



సాయం అపూర్వం

- సాగుబడి రుణం తీర్చుకుంటున్న పూర్వ విద్యార్థులు
- వ్యవసాయ కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం
- హలధారులకు ఇతోధిక తోడ్పాటు
- రేపు అతిథిగృహం ప్రారంభం, రైతు సేవాకేంద్రానికి శంకుస్థాపన

బాపట్ల, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు మేలు చేయడమే లక్ష్యంగా దశాబ్దాల క్రితం బాపట్లలో పురుడుపోసుకున్న వ్యవసాయ కళాశాల ఎంతోమంది అగ్రగణ్యులను దేశానికి అందించింది. వేలమంది విద్యార్థులు బాపట్ల వ్యవసాయ కళాశాల నుంచి కోర్సు పూర్తి చేసుకుని బయటకొచ్చారు. రాజకీయ, సాంస్కృతిక, కళలతో పాటు శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, డాక్టర్లు ఇలా పలు రంగాల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల అందించిన సుగంధాలు పరిమళిస్తూనే ఉన్నాయి. ఎవరెక్కడ ఏరంగంలో స్థిరపడినా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన వ్యవసాయ కళాశాలను మరువకుండా దాని అభ్యున్నతికై తోడ్పాటు అందిస్తూనే ఉన్నారు.

దాదాపు రెండు కోట్ల ఖర్చుతో..

రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన అతిథి గృహ సముదాయాన్ని పూర్వ విద్యార్థులే అతిథులుగా ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ భవన నిర్మాణానికి అయ్యేఖర్చు మొత్తాన్ని వారే భరించారు. ఇందులో 1980 బ్యాచ్ విద్యార్థి నందూరి శ్రీనివాసరావు ఆయన సతీమణి జ్ఞాపకార్థం రూ.10.50 లక్షలను విరాళంగా అందించారు. ఆమె సైతం ఇదే కళాశాలలో విద్యనభ్యసించడం గమనార్హం. అదేవిధంగా రాజకీయాల్లో రాణిస్తున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు రూ.10.10లక్షలను తమ వంతుగా ఆ భవన నిర్మాణానికి అందించారు. 1988 బ్యాచ్‌కు చెందిన సిరి సీడ్స్ అధినేతలు రూ.5లక్షలు అందించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు తనవంతుగా రూ.1,11,111 అందించడం విశేషం.

ప్రభుత్వం వైపు నుంచి తోడ్పాటు అందితే...

ఇంత పెద్దఎత్తున స్పందించి విరాళాలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం వైపు నుంచి కనీస సాయం కొరవడడం ఆవేదన కలిగిస్తోందనే అభిప్రాయాన్ని పూర్వ విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. పైగా ఖ్యాతి గడించిన వ్యవసాయ కళాశాలలోకి సైతం రాజకీయ వాసనలు జొప్పిస్తూ ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన మార్గనిర్దేశకత్వం జరగడం లేదని బాధపడుతున్నారు. ఎంతో యశస్సు కలిగిన కళాశాల ప్రాచుర్యం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అటు యూనివర్సిటీ పెద్దలమీద, ఇటు ప్రభుత్వం పైన సమాన స్థాయిలో ఉందని పూర్వ విద్యార్థులు అంటున్నారు.



ఆదివారం ప్రారంభించే వ్యవసాయ కళాశాలలోని అతిథి గృహం ఇదే

రైతు సేవా కేంద్రం

1980 బ్యాచ్‌కు చెందిన సుంకు హరిప్రసాద్ ప్రస్తుతం పారిశ్రామికవేత్తగా రాణిస్తున్నారు. ఆయన ఒక్కరే అన్నదాతలకు ఉపయోగపడే రైతుసేవా కేంద్రం నిర్మాణం చేపట్టడానికి ముందుకొచ్చారు. దాదాపు రూ.50లక్షల వ్యయమయ్యే ఆ భవన నిర్మాణానికి భూమి పూజ కూడా ఆదివారమే జరగనుంది. వీరే కాకుండా వివిధ రంగాలలో రాణిస్తున్న వారు సైతం గతంలో ఇతోధికంగా కళాశాల అభ్యున్నతికి తోడ్పాటు అందించారు. వారిలో ముఖ్యంగా నాబార్డ్ చైర్మన్‌గా విశేష సేవలందించిన చింతల గోవిందరాజులు వ్యవసాయ కళాశాల విద్యార్థే. కళాశాలలోని ఓ భవన నిర్మాణం కోసం ఆయన గతంలోనే సాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు కళాశాలలో భవన నిర్మాణాలకు కావాల్సిన గ్రానైట్ సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. 75 సంవత్సరాల సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్‌ను కూడా ఆయనే అందించారు. పోతన హాస్టల్ ఆధునికీకరణకు కూడా తన వంతుసాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చి ఉదారతను చాటుకున్నారు. అదేవిధంగా ఆలిండియా రేడియోలో పని చేసి ఇటీవలే రిటైర్డ్ అయిన వలేటి గోపిచంద్ కళాశాల పూర్వ విద్యార్థుల విజయగాథలతో అచ్చేసిన ప్రచురణలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నాయి. కళాశాల పూర్వ విద్యార్థులంతా అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్‌మెంట్ అనే రిజిష్టర్ బాడీని ఏర్పాటు చేసుకున్నారు. దానికి చైర్మన్‌గా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వ్యవహరిస్తుండగా, ఇదే కళాశాలలో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు బాడీలో వివిధ హోదాలలో ఉన్నారు. పూర్వ విద్యా ర్థులు విరాళంగా ఇచ్చే ప్రతి రూపాయి ఈ డెవలప్‌మెంట్ బాడీ ద్వారా నే ఖర్చు చేస్తూ జవాబుదారీగా వ్యవహరిస్తున్నారు.

ఆసరా.. అంతేనా?

- బటన్ నొక్కి రెండువారాలైనా ఊసేలేదు
- ఎన్నికల నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆందోళన
- రుణమాఫీ కోసం 7 లక్షల మంది ఎదురుచూపు
- ఈ నెల 15 తర్వాత అంటుండటంతో లబ్ధిదారుల్లో గుబులు

బటన్లు నొక్కుతున్నా.. లంచాలు, వివక్షకు తావులేకుండా అర్హులకు సంక్షేమ నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే వేస్తున్నా.. అని ప్రతీ వేదికపై నుంచి ముఖ్యమంత్రి జగన్ ప్రకటిస్తుంటారు. అయితే ఆయన బటన్లు నొక్కడం వరకే పరిమితమవుతున్నారు. ఆ బటన్లు నొక్కినా లబ్ధిదారులకు ఆయా పథకాల నగదు అందుతుందా లేదా అని చూడటంలేదు. లబ్ధిదారులు ఏమో ముఖ్యమంత్రి బటన్ నొక్కాడు ఇక తమ ఖాతాల్లో నగదు పడుతుందని ఎదురు చూసిచూసీ అలసిపోతున్నారు. బటన్లు నొక్కి నా పనైపోయిందని ముఖ్యమంత్రి చేతులు దులుపు కుంటున్నారు. ఈ కోవలోకే ఆసరా పథకం చేరింది. నాలుగో విడత ఆసరా పథకం బటన్ నొక్కి ఇప్పటికి రెండు వారాలు అవుతున్నా ఇప్పటివరకూ లబ్ధిదారుల ఖాతాల్లో డ్వాక్రా రుణమాఫీ డబ్బులు జమ కాలేదు. మరో రెండు, మూడు వారాల్లో ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందన్న వాతావరణం నెలకొన్న నేపథ్యంలో లబ్ధిదారులు తీవ్ర ఆందోళ నకు గురవుతున్నారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా తాపీగా ఉండటంపై లబ్ధిదారులు మండి పడుతున్నారు. పేరుకు నాలుగో విడత ఆసరా పథకం బటన్ నొక్కినా, రుణమాఫీ మాత్రం అమలుకు నోచుకోలేదు.

గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల అమలు కోసం బటన్లు నొక్కుతున్నా అని చెప్తున్న ముఖ్యమంత్రి అవి పనిచేస్తున్నాయా? లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతున్నాయా? అనే విషయాన్ని మాత్రం చెప్పడం లేదు.. ఆ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడకపోవడంతో వారిలో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. వాయిదాల పర్వంతో దాటవేత ధోరణి సంక్షేమ పథకాలను నీరుగార్చడంలో తలమునకలైన రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకాన్ని కూడా పలు రకాలుగా నీరుగార్చేందుకు ప్రయత్నిస్తోంది. అమ్మఒడి, చేయూత, పింఛను పథకాల మాదిరిగా ఆంక్షల పేరుతో లబ్ధి దారుల్లో కోత పెట్టేందుకు వీలు లేక పోవడంతో వాయిదాల పద్ధతిలో పథ కాన్ని నీరుగార్చేందుకు పూనుకుంది. ఫలితంగా ఎప్పుడో 2023 నాటికే పూర్తిస్థాయిలో అవ్వాల్సిన రుణమాఫీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే వరకూ వాయిదా పడింది.

15నెలలు ఆలస్యంగా ప్రారంభం..

2019 ఏప్రిల్ 11లోపు డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలన్నింటినీ మాఫీ చేస్తానని జగన్ 2019 ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అప్పటికే రుణాలు చెల్లించి ఉంటే వారు చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని ప్రకటించారు. ఎన్నికల్లో గెలిచిన 15 నెలల వరకూ ప్రభుత్వం ఈ హామీ అమలుకు పూనుకోలేదు. 2019 మే చివర్లో అధికార పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి 2020 సెప్టెంబరు వరకూ పథకం ఊసే ఎత్తలేదు. 2020 సెప్టెంబరు 11న వైఎస్సార్ ఆసరా పేరుతో ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని ప్రారంభించి, ఉమ్మడి జిల్లాలో 74,640 గ్రూపులకు 74,169 గ్రూపులకు చెందిన 6.97 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. వారికి రూ.2,480 కోట్ల మేర రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. వాటితోపాటు బాపట్ల జిల్లాలో కలిసిన చీరాల డివిజన్లో మరో లక్ష మందికి మరో రూ.350 కోట్ల మేర రుణమాఫీ చేయాల్సి ఉంది. మొత్తంగా మూడు జిల్లాల్లో నాలుగు విడతల్లో దాదాపు 8 లక్షల మందికి దాదాపు 2,800 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయాలి. తొలివిడత జిల్లాలోని 7 లక్షల మందికి ఈ పథకం ద్వారా రూ.698 కోట్లు పంపిణీ చేశారు. తొలిసారి 15 నెలలు ఆలస్యంగా 'ఆసరా'ను ప్రారంభించిన ప్రభుత్వం రెండో విడత ఒక నెల ఆలస్యంగా 2021 అక్టోబరు 7న ప్రారంభించింది. లబ్ధిదారులకు రూ.696 కోట్లు పంపిణీ చేశారు. మూడో విడత రుణమాఫీని ఆరు నెలల ఆలస్యంగా ప్రారంభించారు. 2022 అక్టోబరు నుంచి అదిగో ఇదిగో అంటూ 2023 మార్చి చివరి వరకూ నెట్టుకొచ్చి మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. అప్పుడు మరో 699 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కినా లబ్ధిదారులకు నెల రోజుల వరకూ నగదు అందలేదు. ఏప్రిల్ చివర, మే తొలినాళ్ల వరకూ వారు ఎదురు చూడాల్సి వచ్చింది. తాజాగా నాలుగో విడత రుణమాఫీదీ అదే పరిస్థితి. ముఖ్యమంత్రి జనవరి 23న బటన్ నొక్కి పథకాన్ని ప్రారంభించినా లబ్ధిదారులకు మాత్రం రుణమాఫీ దక్కలేదు.

నాలుగో విడత ఇలా..

జిల్లా	సంఘాలు	లబ్ధిదారులు	జమ కావాల్సిన మొత్తం
గుంటూరు	29,322	2,86,000	రూ.246 కోట్లు
పల్నాడు	25,168	2,47,833	రూ.190 కోట్లు
బాపట్ల	30,604	3,00,000	రూ.263 కోట్లు

ఎన్నికల ప్రచారం..

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(డీఆర్‌డీఏ). పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో ఆసరా పథకం కింద నాలుగో విడత రు ణమాఫీ జరగాలి. కాగా ఆసరా పథకాన్ని ప్రభుత్వం ఎన్నికల ప్రచారానికి వాడుకోవాలని చూస్తోందన్న విమర్శలున్నాయి.ఆ విమర్శలకు బలం చేకూర్చేలా గ్రామగ్రామాన 'ఆసరా' వారోత్సవాల పేరుతో సమావేశాలు పెట్టి చెక్కులు అందజే స్తామని అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారులను పిలిపించుకుని ఆర్భాటంగా సభలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై తమ ప్రభుత్వ గొప్పలు చెప్పుకుంటూ ఊక దంపుడు ఉపన్యాసాలతో ఆసరా సమావేశాలను ముగిస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నా ఆసరా నగదు జమ కావడంలేదు. దీంతో ఇదంతా వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగమని లబ్ధిదారులు భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికల కోడ్ తరుముకు వస్తోంది. అలాంటి సమయంలో ఇలా నగదు జమ చేయకుండా జాప్యం చేస్తుండ డంపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు.

మిర్చి ధరపై ఉత్కంఠ

- వచ్చే వారం మార్కెట్‌పై అందరి దృష్టి
- కొంచెం పెరిగితే బావుంటుందని రైతుల ఆశ
- తేజ రకం తప్ప మిగిలిన వాటి ధర అంతంతే
- వచ్చిందే ధర అన్నట్లుగా దూరప్రాంతాల రైతులు



గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాబోయే వారం మిర్చి మార్కెట్ ఎలా ఉండబోతుందోనన్న ఉత్కంఠ అటు రైతులు, ఇటు వ్యాపారవర్గాల్లో నెలకొన్నది. సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కొంచెం అటు, ఇటుగా మిర్చి ధరలు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు అంత సంతోషంగా లేరు. ఒక్క తేజ వెరైటీ మిర్చి రకానికి మాత్రమే క్వింటాల్ రూ.20 వేల నుంచి రూ.22 వేల వరకు ధర లభ్యమౌతున్నది. మిగతా రకాలన్నింటికి రూ.14 వేల నుంచి రూ.17 వేల మధ్యనే ధర వస్తున్నది. సీజన్ మొదట్లో ఉన్న ధరతో పోల్చితే ఇప్పుడు క్విం టాల్‌కు రూ.5 వేల వరకు వ్యత్యాసం కనిపిస్తున్నది. వారం క్రితం మరింత పడి పోయిన ధర ఈ వారంలో కాస్త నిలబడింది. ఈ నేపథ్యంలో వచ్చే వారం ధర పడి పోకుండా ఉంటే రాబోయే రోజుల్లో పెరగడమే తప్ప తగ్గదన్న భావన ప్రతీ ఒక్కరు వ్యక్తపరుస్తున్నారు. గత నవంబరులోనే మిర్చి సీజన్ గుంటూరు వ్యవసాయ మార్కెట్‌లో ప్రారంభమైంది. మొదట్లో రాయలసీమ జిల్లాల నుంచి ఎక్కువగా పంట వచ్చింది. ఇప్పుడు ప్రకాశం, గుంటూరు, పల్నా డు జిల్లాల నుంచి రైతులు సరుకు తీసుకొస్తున్నారు. గత డిసెంబరులో వచ్చిన తుపాను వల్ల ఇంకొల్లు మొదలు ప్రత్తి పాడు మండలం వరకు మిర్చి పంట పూర్తిగా దెబ్బతిన్నది. దాంతో ఆయా ప్రాంతాల నుంచి సరుకు రావడం లేదు. ప్రస్తుతం రోజుకు సగటున లక్షా 10 వేలకు పైగా మిర్చి టిక్కీలను రైతులు తీసుకొస్తున్నారు. నాన్ ఏసీ వెరైటీలైన 334, నెంబరు. 5, 274, 341, 4884, సూపర్ 10లకు క్వింటాల్ ధర రూ.16 వేల మధ్యనే లభిస్తున్నది. తేజకి మాత్రమే రూ.20 వేల పైగా లభిస్తున్నది. బ్యాడిగి, దేవనూ రు డీలక్స్ రకాలకు రూ.18 వేల వరకు కొనుగోలుదారులు ధర పెడుతున్నారు. కాగా దూర ప్రాంతాల నుంచి సరుకు తీసుకొచ్చిన రైతులు వచ్చిందే దక్కుదల అన్నట్లుగా విక్రయిస్తు న్నారు. వెనక్కు తీసుకెళ్లి కోల్డ్‌స్టోరేజ్‌లో పెట్టినా ఛార్జీలు చెల్లించాలి. అలానే మార్కెట్ సీజన్ ముగిసి ఆగస్టు వస్తే తప్ప పెరగదు. ఈ నేపథ్యంలో తీసుకొన్న పంట రుణాలు చెల్లించడానికి తొలి కాపుని విక్రయిస్తున్నారు. ఈ వారంలో లభిస్తున్న ధర కాస్త పర్వాలేదని చెబుతున్నారు. ఈ దృష్ట్యా వచ్చే వారం అంతా ఇదే ధర కొనసాగితే సీజన్ ముగిసేవరకు ఇంతకుమించి తగ్గదన్న ఆశా భావంతో ఉన్నారు. ఇంకా కోల్డ్‌స్టోరేజ్‌లలో నిల్వ చేయడం ప్రారంభం కాలేదని, అది కూడా ప్రారంభమైతే ధర పెరుగుతుందే తప్ప తగ్గదన్న అభిప్రాయం వ్యక్తమౌతున్నది. ఈ దృష్ట్యా రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని మార్కెటింగ్ వర్గాలు చెబుతున్నాయి.



- ఏఎన్‌యూలో ఇష్టారాజ్యం
- బీఈడీ విద్యార్థుల్లో ఆందోళన
- వసూళ్లే లక్ష్యంగా పరీక్షల నిర్వహణ
- కోర్సు ప్రారంభమైన 18 రోజులకే పరీక్షలు
- ఇంటర్న్‌షిప్ లేకుండానే ఫైనల్ పరీక్షలు
- ప్రయోగ పరీక్షల పేరిట దళారుల దందా
- స్పాట్, యాజమాన్య కోటా సీట్ల పేరిట వసూళ్లు

బీఈడీ.. బరితెగింపు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: సాధారణంగా ఏదైనా కోర్సుకు సంబంధించి అకడమిక్ క్యాలండర్ ఉంటోంది. ఆ ప్రకారమే పరీక్షలు, తరగతులు, ఫీజులు తదితరాలు ఉంటాయి. కానీ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం(ఏఎన్‌యూ)లో బీఈడీ కోర్సు నిర్వహణలో ఇష్టారాజ్యంగా ఉంది. అక్రమాలతో వర్సిటీ అధికారులు బరితెగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అకడమిక్ క్యాలండర్‌కు తరగతులకు, పరీక్షలకు సంబంధం లేకుండా వసూళ్లే లక్ష్యంగా కోర్సు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో అయోమయం, ఆందోళన నెలకొంది. ఏఎన్‌యూ పరిధిలో దాదాపు 175పైగా బీఈడీ కళాశాలలు ఉన్నాయి. అయితే ముందస్తుగా భారీ స్థాయిలో వసూళ్లకే పరీక్షలు అన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇంటర్న్‌షిప్ లేకుండానే ఫైనల్ ప్రయోగ పరీక్షల ఫీజు, హాల్‌టిక్కెట్లు లేకుండానే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా చేపట్టడంలో అంతర్యం ఏమిటో వర్సిటీ అధికారులకే తెలియాలని కళాశాలల అధ్యాపకులు ఆరోపణలు చేస్తున్నారు. బీఈడీ 2022-24 నాలుగో సెమిస్టర్ తరగతులు ఈ ఏడాది జనవరి 29 నుంచి ప్రారంభమయ్యాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చిలో ఇంటర్న్‌షిప్, ఏప్రిల్‌లో ఫైనల్ ప్రయోగ పరీక్షలు నిర్వహించాలి. అయితే కోర్సు ప్రారంభమైన 18 రోజులకే అంటే ఫిబ్రవరి 16 నుంచి ప్రయోగ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బీఈడీ 2022- 24 విద్యా సంవత్సరం ఫిబ్రవరి 28 2023న ప్రారంభిస్తే రెండేళ్ల కోర్సులో 11 నెలలకే ఫైనల్ పరీక్షల్ని ఏ ఇతర యూనివర్సిటీల్లో లేనివిధంగా ఎలా నిర్వహిస్తారో అధికారులకే తెలియాలన్న విమర్శలున్నాయి.

ఒకే రోజు.. రెండు పరీక్షలు

ఒకే రోజున టెట్... బీఈడీ ప్రయోగ పరీక్షలు తేదీలు విడుదల కావడంతో విద్యార్థులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఏపీ టెట్ (2024) పరీక్షలు ఈ నెల 27 నుంచి మార్చి 9 వరకు జరగను న్నాయి. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం నిర్వహించే బీఈడీ (2022-24) ఫైనల్ ప్రయోగ పరీక్షలు కూడా ఈ నెల 26 నుంచి మార్చి 6 వరకు నిర్వహించనున్నారు. దీంతో అనేక మంది విద్యా ర్థులు ఒకే రోజు రెండు పరీక్షలకు హాజరుకావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

అధికారి పేరుతో వసూళ్లు..

వర్సిటీలో ఓ అధికారి అనుచరుడు, లెక్చరర్ అయిన ఓ వ్యక్తి బీఈడీ కోర్సులో అన్నీ తానై వ్యవహరిస్తున్నాడనే ఫిర్యాదులు న్నాయి. పరీక్షలు లేకుండా చూస్తానని అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు ఆరోపణలున్నాయి. ప్రతి కళాశాల రూ.2.50 లక్షలు, తనిఖీ బృందాలకు రూ.30 వేలు చెల్లిస్తే విద్యార్థుల హాజరుతో సంబంధం లేకుండా, పరీక్షలు లేకుండా మార్కులు వేసి పంపుతానని లాబీయింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. 50 మంది విద్యార్థులు ఉంటే ఒకరేటు, 100 మంది అయితే మరో రేటు అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని అధ్యాపకుల నుంచే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న బీఈడీ కౌన్సెలింగ్‌లో పూర్తి స్పాట్ సీట్లను, యాజమాన్య కోటా సీట్లను 20శాతం ఈడబ్ల్యూఎస్, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయించేలా చూస్తానని, కొంతమంది మంత్రుల పేరుతో వసూళ్లకు దిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. 50 సీట్లు ఉంటే రూ.50 వేలు, 100 సీట్లు ఉంటే రూ.లక్ష చొప్పున దండుకుంటున్నట్లు సమాచారం.

అరెస్టుపై.. ఆశాల ఆందోళన

విధులు బహిష్కరించి రేపల్లెలో నిరసన


రేపల్లె, ఫిబ్రవరి 9: సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ఎక్కడకక్కడ నిర్బంధించి పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆశాలు నిరసన తెలిపారు. అల్బెండోజోలమ్ మాత్రల పంపిణీ విధులకు గైర్హాజరయ్యారు. విధులు బహిష్కరించి రేపల్లె ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో ఆశాలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్ మాట్లాడుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తుంటే పోలీసులు అరెస్టు దారుణమన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశా వర్కర్ల చేత వెట్టిచాకిరి చేయిస్తూ వారికి కనీస వేతనం ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. తక్షణమే కనీస జీతం మంజూరు చెయ్యకుంటే రానున్న ఎన్నికల్లో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పావని, కీర్తి, మల్లేశ్వరి, ఎస్తేరురాణి, జస్మిత, రజని పాల్గొన్నారు.



రూ.20 లక్షలతో చికిత్సలట!

- నివ్వెరపోతున్న ఆరోగ్య శ్రీ లబ్ధిదారులు
- చికిత్సలు చేయించుకోకున్నా యాప్‌లో డిస్‌ప్లే
- ఆరోగ్యశ్రీ యాప్‌లో ఫ్యామిలీ వివరాలు తప్పుల తడక
- యాప్‌లో సమస్యే లేదంటే ఇదేమైనా కుంభకోణమా?
- లబ్ధిదారుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్న అధికారులు

గుంటూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వెళ్లలేదు.. ఎటువంటి వైద్య చికిత్సలు చేయించుకోలేదు.. అయినా ఇప్పటికే రూ.20లక్షలు వినియోగించేశారు.. ఇక మీకు మిగిలింది రూ.5లక్షలే.. అని ఆరోగ్య శ్రీ యాప్‌లో చూపు తున్న వివరాలతో లబ్ధిదారులు విస్తుపోతున్నారు. అయితే అం దుకు సంబంధించి ఎలాంటి హెల్త్ రికార్డులను యాప్‌లో చూ పించడం లేదు. దీనిపై కింది స్థాయి సిబ్బందిని వాకబు చేస్తే మీరు ఆరోగ్యశ్రీ కార్డుని వినియోగించి వైద్యచికిత్స చేయించుకుని ఉంటారని చెబుతున్నారు. తాము ఒక్క రూపాయి వైద్యం కూడా ఆరోగ్యశ్రీ కింద చేయించుకో లేదని లబ్ధిదారులు చెబుతున్నా సిబ్బంది ఆ లకించడం లేదు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు జిల్లా అధికారులు కూడా దీనిపై సమాధానం చెప్పలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో యాప్‌లో సాంకేతిక సమస్య లేదంటే తమ పేరుతో జరిగిన పెద్ద కుంభకోణమా అన్న అనుమానాలు లబ్ధిదారుల నుంచి వస్తున్నాయి. గత కొద్ది రోజుల నుంచి ఏఎన్ఎంలు, వలంటీర్లు ప్రతీ ఇంటికి వెళ్లి స్మార్ట్‌ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. అనంతరం తమ ఫోన్‌లో ఆరోగ్య శ్రీ యాప్ లాగిన్ అయి వివరాలు చూస్తూనే లబ్ధిదారులకు కళ్లు తిరిగినంత పని అవుతున్నది. ఇందుకు కారణం మొత్తం క్రెడిట్ రూ.25 లక్షల్లో రూ.20 లక్షలు ఇప్పటికే వినియోగించేసినట్లుగా చూపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలను పెంచడంతో పాటు ప్రతీ కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకునే సదుపాయాన్ని కల్పించింది. దీనికి సంబంధించి ఇప్పటికే ఆరోగ్యశ్రీ కార్డులను వలం టీర్ల ద్వారా పంపిణీ చేయించారు. ఎవరికైతే కార్డుల పంపిణీ జరిగిందో వారి ఇళ్లకు వలం టీర్లు/ఏఎన్ఎంలు వెళ్లి మీ ఫోన్‌లో ఆరోగ్యశ్రీ యాప్ ఇన్‌స్టాల్ చేసుకుని ఆధార్ వినియోగించి లాగిన్ కావాల్సిందిగా కోరుతున్నారు. అయితే యాప్‌లో చూపుతున్న తమ కుటుంబ హెల్త్ రికార్డులు చూసుకుని విస్తుబోతున్నారు. ఇందుకు కారణం ఇప్పటికే వైద్యం కోసం రూ.20 లక్షలు వినియోగించేశారని, ఇక కేవలం రూ.5 లక్షల వరకు మాత్రమే వైద్య చికిత్సల కోసం క్రెడిట్ మీ అకౌంట్‌లో అందుబాటులో ఉందని డిస్‌ప్లే అవుతున్నది. దీనిపై ఏ ఒక్కరూ తగిన సమాధానం చెప్పడం లేదు. కొందరు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు జిల్లా అధికారులను సంప్రదించి ఈ విషయం వారి దృష్టికి తీసు కెళ్లగా సాంకేతిక సమస్య వల్ల అలా కనిపిస్తున్నది.. దీనిపై తాము కుస్తీ పడుతున్నామంటున్నారు. కాగా ఇప్పుడు ఆ కార్డు తీసుకుని ఎవరైనా రూ. 10 లక్షలకు పైగా వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి వెళితే సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు.



వైద్యానికి రూపాయి వినియోగించకపోయినా రూ.20 లక్షలు వినియోగించినట్లు చూపుతున్న ఆరోగ్యశ్రీ యాప్‌లోని హెల్త్ రికార్డు



గుణదలమాత వంద వసంతాల వేడుకలను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు

వైభవంగా గుణదల మాత శతాబ్ది మహోత్సవాలు ప్రారంభం

విజయవాడ (గుణదల), ఫిబ్రవరి 9: శ్రీ సభలో లూర్దుమాత ఆధ్యాత్మిక తల్లిగా భక్తులకు వరాలు అందిస్తూ విరాజిల్లుతోందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. గుణదల లూర్దుమాత శతాబ్ది మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా డయోసిస్ గురువులతో కలిసి బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం నుంచి బిషప్ గ్రాసీ ఉన్నతపాఠశాల మైదనంలో ఏర్పాటు చేసిన వేదిక వరకు లూర్దుమాత స్వరూపాన్ని ఊరేగించారు. ఉదయం 7గంటలకు కళావేదికపై మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ఎస్ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, వికారల్ జనరల్ మేశపాం గాబ్రియేలు గోల్డెన్, సిల్వర్ జూబిలేరియన్ గురువులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.

అంతులేని అప్పులు!

- రూ.11.23 లక్షల కోట్లు దాటిన రుణాలు
- కొత్తగా ఇంకో రూ.2వేల కోట్ల అప్పు

అమరావతి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జగన్ సర్కార్ తెస్తున్న అప్పులకు అంతేలేదు. 2023 నాటికి రాష్ట్ర అప్పులు రూ.6.23 లక్షల కోట్లకు చేరాయని, వైసీపీ దాస్తున్న కార్పొరేషన్ అప్పులు వీటికి కలపాలని కాగ్ నివేదిక బయటపెట్టిన మరుసటి రోజే రాష్ట్ర ప్రభుత్వం ఇంకో రూ.2,000 కోట్ల అప్పులు తెచ్చేందుకు సమాయత్తమవుతోంది. ఫిబ్రవరి 13న ఆర్‌బీఐ నిర్వహించే సెక్యూరిటీల వేలంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఈ అప్పు తీసుకురానుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రభుత్వం తెచ్చిన మంగళవారం అప్పులు రూ.68,000 కోట్లకు చేరుకున్నాయి. ఇవికాకుండా కార్పొరేషన్ల నుంచి ప్రభుత్వం అప్పులు తెస్తోంది. వీటి వివరాలు ఇవ్వండంటూ కాగ్ ఐదేళ్ల నుంచి ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నప్పటికీ సమాధానం మాత్రం ఇవ్వడం లేదు. దీంతో కాగ్ తన నెలవారీ నివేదికల్లోనూ, ఆర్థిక సంవత్సరంపై పూర్తిస్థాయిలో ఇస్తున్న నివేదికల్లోనూ అరకొర అప్పులనే చూపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు రూ.11.23 లక్షల కోట్లు దాటగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జగన్ సర్కార్ చేసిన అప్పులు రూ.1,05,000 కోట్లు దాటాయి.

దళిత కూలీకి ఊరట

- రూ.1,11,198 బిల్లు చెల్లించొద్దన్న అధికారులు

జీలుగుమిల్లి, ఫిబ్రవరి 9: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలో కూలి పని చేసుకునే పిల్లెం వెంకయ్యకు రూ.1,11,198 విద్యుత్ బిల్లు వచ్చిన ఘటనపై అధికారులు స్పందించారు. అధిక మొత్తం బిల్లు ఇచ్చిన అధికారులు, అది చెల్లించలేదని సర్వీసు కట్ చేశారు. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో స్పందించిన ఇన్‌చార్జి ఏడీ సుబ్బారావు.. సిబ్బందితో కలసి వెంకయ్య ఇంటికి వెళ్లి సమస్య పరిష్కరించి, కొత్త మీటరు ఏర్పాటు చేశారు. నగదు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

వలంటీర్లకు 'బ్రేక్'!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కోసం పని చేయరు. పూర్తిస్థాయి వైసీపీ కార్యకర్తలుగా మారిపోతారు. వలంటీర్లను వైసీపీ ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నా ఎవరూ అడ్డుకోలేని పరిస్థితి. విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులను పట్టించుకునే దిక్కులేదు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వలంటీర్ల ప్రమేయం ఉండొద్దని ఈసీ చెప్పినా పెద్దగా ఫలితం లభించలేదు. కానీ... ఎన్నికల షెడ్యూలు వచ్చాక అలా ఉండదు. ఈసీ నేరుగా రంగంలోకి దిగుతుంది. వలంటీర్లపై పూర్తిస్థాయి నిఘా ఉంటుంది. ఈ క్రమంలో వారి సేవలను రాజకీయంగా వాడుకోవడం కష్టమవుతుందని గ్రహించిన వైసీపీ... కొత్త ప్రణాళిక రచించింది. అదే... రెండు నెలలపాటు వలంటీర్లను విధుల నుంచి 'తొలగించడం'! కోర్టు కేసుల పేరుతోనో, ఇంకేదైనా నెపంతోనో వారందరికీ తాత్కాలికంగా బ్రేక్ ఇస్తారు. ఈ రెండు నెలలపాటు వారికి ప్రభుత్వం నుంచి వేతనాలు ఇవ్వరు. అంటే వారు ప్రభుత్వ సేవల్లో లేనట్లు. ఆ సమయంలో వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం పూర్తిస్థాయిలో పని చేయాలి. ఇలా... ఈసీ కళ్లు గప్పి ఏకంగా రెండున్నర లక్షల మంది వలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా వాడుకోనున్నారు. ఓటర్లకు సంబంధించిన సమస్త సమాచారాన్ని వలంటీర్లు ఇప్పటికే సేకరించారు. దానిని వైసీపీ ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. నెలనెలా పెన్షన్ పంపిణీ చేస్తూ స్థానికులకు సుపరిచితులైన వలంటీర్ల పరపతిని ఇలా సొమ్ము చేసుకుంటారు.

రెండునెలలు 'సొంత జీతం'

'ఫిబ్రవరి పెన్షన్ పంపిణీ తర్వాత మీకు ఇతర విధులేవీ ఉండవు. ఈ రెండు నెలలు చాలా కీలకం. యాక్టివ్‌గా పని చేయండి. ప్రభుత్వం మిమ్మల్నే నమ్ముకుంది. మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా పక్కనపెడుతోంది" అని ఇప్పటికే ఎంఎల్‌వోలు (మండల స్థాయి అధికారులు) వలంటీర్లకు సందేశాలు పంపించారు. ఇప్పుడు... వైసీపీ ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారు. "ఈ రెండు నెలలు మిమ్మల్ని ప్రభుత్వ విధుల నుంచి దూరం పెడతాం. దానికి బదులుగా మాకోసం పని చేయాలి. ప్రభుత్వం నుంచి మీకు అందేది నెలకు రూ.5వేలే. కానీ... ఈ రెండు నెలలు రూ.15వేల నుంచి 20 వేల వరకు మేం సొంతంగా ఇస్తాం" అని ఆశ చూపుతున్నారు. ఇలా... వలంటీర్లు వైసీపీ అభ్యర్థుల తరఫున క్షేత్రస్థాయిలో పని చేయడానికి రంగం సిద్ధం చేశారు. విపక్షాల ఫిర్యాదులకు ఈసీ స్పందించి ప్రశ్నించినా... 'వాళ్లను తొలగించాం. ప్రభుత్వ విధుల్లో లేరు' అని తప్పించుకోవచ్చన్నదే వైసీపీ ఆలోచన. కొన్ని రోజులుగా వైసీపీ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు వలంటీర్లపై 'ప్రత్యేక' ప్రేమ ప్రదర్శిస్తున్నారు. వారితో సమావేశాలు నిర్వహిస్తూ... 'రాబోయే ఎన్నికల్లో మీదే కీలక పాత్ర' అని చెబుతున్నారు. కుక్కర్లు, మిక్సీలు కానుకలుగా ఇచ్చి పంపిస్తున్నారు.

సొంత రాజకీయం కోసమే...

ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటర్.. వారి ద్వారానే పింఛన్ల పంపిణీ! ఇదీ స్కీమ్. ప్రతి ఏటా పెన్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తుంటే.. ఈ పెన్షన్ పంపిణీ చేసే వలంటీర్లకు రూ.2 వేల కోట్లు వేతనాలుగా అందిస్తున్నారు. అంటే.. 10 శాతం కమీషన్ ఇచ్చి వలంటీర్ల సేవలు వాడుకుంటున్నట్లయింది. ఈ పని సచివాలయ ఉద్యోగులు కూడా చేయగలరు. ప్రతి సచివాలయంలో కనీసం 10 మంది సచివాలయ ఉద్యోగులు పర్మనెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉండే పెన్షన్లను విభజించి ఆయా సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేసే అవకాశం ఉంది. పెన్షన్ల పంపిణీ నెలకోసారి మాత్రమే కావడం వల్ల వారికి పెద్ద భారం కూడా కాదు. మిగిలిన 'నవరత్నాల' అమలులో సచివాలయ ఉద్యోగుల పాత్ర కీలకం. కానీ... వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడంలోనే రాజకీయ దూరాలోచన ఉంది. ఇప్పటికే ప్రతి ఆరునెలలకు, ఏడాదికోసారి ఏదో ఒక సర్వే పథకం పేరుతో మొత్తం ప్రజల సమాచారాన్ని వలంటీర్లు సేకరించారు. నిత్యం ఏదో ఒక కరపత్రం, బుక్‌లెట్ పంపిణీ చేయడం, జగన్ బొమ్మలు ఇళ్ల తలుపులపైన అంటించడం వంటి పనులకూ వారిని వాడుకుంటున్నారు. వైసీపీ అనుకున్నది అనుకున్నట్లు జరిగితే.. వలంటీర్లు ఎన్నికల్లో ఆ పార్టీ కార్యకర్తలుగా పని చేయడం ఖాయం!

కురుక్షేత్ర సంగ్రామానికి సిద్ధంకండి!

- అంతిమ విజయం మనదే: భువనేశ్వరి
- నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి'
- నలుగురు కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



వనపర్తి మల్లిఖార్జునరావు సతీమణికి ఆర్థిక సాయం అందిస్తున్న నారా భువనేశ్వరి

నందిగామ/ చందర్లపాడు/ జగ్గయ్యపేట రూరల్, ఫిబ్రవరి 9: 'మరో 60 రోజుల్లో జరగబోయే కురుక్షేత్ర సంగ్రామానికి సిద్ధంకండి. ఏ యుద్ధంలోనైనా అంతిమంగా ధర్మానిదే విజయం. రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలోనూ మనదే విజయం' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి తెలుగుదేశం కేడర్‌లో జోష్ నింపారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు తట్టుకోలేక మరణించిన నందిగామ నియోజకవర్గం కోనాయపాలెంకు చెందిన వనపర్తి మల్లికార్జునరావు, జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలుకు చెందిన అలవాల గోపయ్య, గౌరవరానికి చెందిన కుక్కల ప్రకాశరావు, బలుసుపాడుకు చెందిన గండమాల వెంకటేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున అందజేశారు. భువనేశ్వరికి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో అపూర్వ స్వాగతం లభించింది.

మా ముందు హాజరవ్వండి!

- ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్‌కు హైకోర్టు ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రహదారులు భవనాలశాఖ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, రహదారుల నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో విఫలమైతే వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుకావాలని ఇచ్చిన ఉత్తర్వులు పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. కనీసం హాజరు మినహాయింపు పిటిషన్ కూడా దాఖలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. తదుపరి విచారణ రోజు న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశిస్తూ ఫాం-1 నోటీసు జారీ చేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్ అండ్‌బీలో పనులు చేపట్టిన తమకు బిల్లులు చెల్లించడం లేదంటూ పలువురు కాంట్రాక్టర్లు గతేడాది హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లకు మూడు నెలల్లో బిల్లులు చెల్లించాలని అదే ఏడాది మేలో హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఉత్తర్వులు అమలుకాకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు కోర్టుధిక్కరణ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ఇటీవల విచారణకు రాగా.. ఈ నెల 9లోగా బిల్లులు చెల్లించడంలో విఫలమైతే కోర్టు ముందు హాజరుకావాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించింది. ఈ పిటిషన్లు శుక్రవారం మరోసారి విచారణకు రాగా, బిల్లు చెల్లించడంలో విఫలమైన విషయాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాదులు గుర్తుచేశారు. దీంతో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిపై న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తదుపరి విచారణ రోజు న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించారు.

దళితుడి అంత్యక్రియలను అడ్డుకున్న వైసీపీ వర్గీయులు



అంత్యక్రియలను నిర్వహించకుండా అడ్డుకుంటున్న వైసీపీ వర్గీయులు

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 9: ఓ దళితుడి అంత్యక్రియలను వైసీపీ వర్గీయులు అడ్డుకున్నారు. శ్మశానం కోసం దళితులకు ప్రభుత్వం కేటాయించిన భూమి తమదని, అక్కడ అంత్యక్రియలు నిర్వహించడానికి వీల్లేదన్నారు. దీంతో బాధితులు సుమారు ఐదు గంటలపాటు మృతదేహాన్ని ఖననం చేయలేకపోయారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లిలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అనగాల నాగన్న(68) గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. వీరిని వైసీపీకి చెందిన శంకరనారాయణ కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. శ్మశాన వాటిక స్థలం తమదని, అక్కడ మృతదేహాన్ని పూడ్చడానికి వీల్లేదని వాగ్వాదానికి దిగారు. అంత్యక్రియలను అడ్డుకోవడంతో బాధితులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. తహసీల్దారు, సీఐ, ఎస్ఐలు గ్రామానికి చేరుకుని, అది ప్రభుత్వ భూమి అని, అడ్డుకుంటే చర్యలు తప్పవని చెప్పడంతో శంకరనారాయణ కుటుంబ సభ్యులు వెళ్లిపోయారు. అధికారులు, పోలీసులు దగ్గరుండి అంత్యక్రియలను పూర్తి చేయించారు.

'ఆడుదాం ఆంధ్ర' ఫైనల్స్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): యువతలోని ప్రతిభను గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తోందని పర్యాటక, క్రీడా, సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' ఫైనల్ పోటీలను శుక్రవారం నగరంలోని రైల్వే స్టేడియంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ యువతలోని క్రీడా ప్రతిభను గుర్తించి సానబెట్టే ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15,400 సచివాలయాల పరిధిలో ఆటలు ఆడించామని, ఇప్పుడు విశాఖలో ఫైనల్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 13న ముగింపు కార్యక్రమంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను 8.30 గంటలకే మైదానానికి తరలించారు. క్రీడాకారులతో పరిచయాలు, అతిథుల ప్రసంగాలు పూర్తయ్యేసరికి 12 గంటలు దాటింది. అప్పటివరకూ ఎండలో కూర్చున్న క్రీడాకారులు నీరసించిపోయారు.

ఈవీఎంల నిర్వహణపై నోడల్ అధికారులకు శిక్షణ


అమరావతి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై (ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్-ఈఎంఎస్ 2.0) అన్ని జిల్లాలకు చెందిన ఈవీఎంల నోడల్ అధికారులకు, సాంకేతిక సహాయకులకు అమరావతి సచివాలయంలో శుక్రవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. బిహార్, గోవా రాష్ట్రాలతో పాటు లడక్, లక్షద్వీప్, పుదుచ్చేరి, చండీగఢ్ తదితర కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు ఆన్‌లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో గంజాయి ముఠా అరెస్ట్

- సహకరించిన ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కూడా

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 9: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగ్గురు గంజాయి ముఠా సభ్యులు ఈ నెల 7న పోలీసులకు పట్టుబడ్డారు. విచారణలో వారికి ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు సహకరించినట్టు తేలడంతో వారినీ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడికి చెందిన ఉత్తర గౌడో, కుషా బుయాన్, రంజు గమాంగో ఈ నెల 7న 72 కిలోల గంజాయితో ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. వారి దగ్గర సూట్‌కేసులు, బ్యాగులు చూసి ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు జుదిష్టి బెహరా, వినోద్ బెహరా అనుమానంతో ఆరా తీశారు. గంజాయి ఉన్నట్టు గుర్తించి.. రూ.20 వేలు ఇస్తే వదిలేస్తామని, లేదంటే కేసులు పెడతామని బెదిరించారు. దీంతో రంజు గమాంగో వారితో బయటకువెళ్లి నగదు చెల్లించాడు. వీరి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో కొందరు ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం ఇచ్చారు. నిందితుల వద్ద గంజాయి గుర్తించిన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ముగ్గురినీ అదుపులోకి తీసుకుని విచారించగా.. వారి నుంచి డబ్బులు తీసుకుని ఇద్దరు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు సహకరించినట్టు తేలింది. దీంతో ఆ ఐదుగురినీ అరెస్టు చేశారు.











బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

దేనికి సిద్ధం సీఎం జగన్‌రెడ్డి సారూ..?

● 1515వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఫిబ్రవరి 9: సిద్ధం సిద్ధం అంటున్నావు సీఎం జగన్‌రెడ్డి.. దేనికి సిద్ధ పోలవరం పూర్తి చేయనందుకా.. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తున్నందుకా, మూడు రాజధానులని బంగారం లాంటి రాజధాని అమరావతిని నాశనం చేసినందుకా.. అని 33వేల ఎకరాలు అమరావతికిచ్చిన రైతులు ప్రశ్నించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1515వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు రైతు ధర్నా శిబిరాల నుంచి మాట్లాడుతూ, ఆశావర్కులు, అంగన్‌వాడీలు, రాష్ట్ర ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కాడన్నాడు. అందుకే వారు రోడ్ల మీదకు వచ్చారన్నారు. అమరావతి రైతులకు చేసిన అన్యాయం ప్రతి వ్యవస్థల్లో ఉన్న వారికి పాలకులు చేశారన్నారు. ఇప్పటికైనా దిగిపోయే ముందు అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి, తట్ట మట్టి అయినా వేయాలని హితవు పలికారు. అమరావతి వెలుగు కార్యక్రమం కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.

12న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శన ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు డీఈవో పి.శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు బాపట్ల జిల్లాలకు చెందిన 112 ప్రాజెక్టులను గుంటూరు పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ఉర్దూ) నందు ప్రదర్శిస్తారని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఏ రవికుమార్ సెల్ నెంబర్ 9849627708ను సంప్రదించాలన్నారు.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ WANTED DTP OPERATORS. SALARY: 18K - 25K. RAYAPATI OVERSEAS, 4/2 LAKSHMI PURAM, GUNTUR, WALK IN IMMEDIATELY. CONTACT : 95502 25610, +91 89787 77962.
AJG-184544

➡ గుంటూరు జిల్లాలో సాంబ్రాణి కడ్డీలు, (స్టిక్స్) మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ : 89774 82018.
AJG-184496

➡ నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహ సహకారంతో మా V.M Pvt.Ltd INDIA లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. మరియు టెలికాలర్లు వెంటనే కావలెను. సంప్ర॥ 8096577891.
AJG-184485

➡ సత్తెనపల్లిలోని ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో వర్క్ చేయుటకు జంట్స్-2, లేడీస్-2, గుమాస్తాలు కావలెను. సీనియర్ కారు డ్రైవర్-1 కావలెను. రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ స్టాఫ్ (ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్) కావలెను. సంప్ర॥ 9618666655.
AJG-151930

➡ మంగళగిరిలోని జ్యూస్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రదించండి సెల్ : 6304239599, 9000835436
AJG-184487

➡ మంగళగిరి హైవే నందు గల హోటల్ మరియు లాడ్జిలో రిసెప్షన్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9966846756, 7801062777.
AJG-184100

రియల్ ఎస్టేట్

➡ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & పొలములు & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ. సంప్ర॥ 9848986831 మీ మన్నెం లతీష్ గౌడ్.
SJAA-369

➡ గుంటూరు జిల్లాలో భాజా, కంతేరు, నంబూరు, కొప్పురావూరు, కాకాని, వెనిగండ్ల గోరంట్ల, లామ్ పొలాలు, ప్లాట్లు అ/కొ. సంప్ర॥ 81254 95839, 98663 11553.
SJAA-374

➡ గుంటూరు నుండి విజయవాడ వెళ్ళే దారిలో నేషనల్ హైవేలో ఉన్నటువంటి శంకర్ కంటి హాస్పిటల్ ప్రక్కన CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 99591 27008.
AJG-184494

CHANGE OF NAME

➡ I, PRATHIVADA SRINIVASA RAO (Old Name) S/o Prathivada Koteswara Rao R/o F. No. 401, Sai Chaitanya Residency, Guntur, AP have changed my name as PRATHIVADA SREENIVASA RAO (New Name) S/o Koteswara Rao for all Purpose
AJH-002143

PLOT FOR SALE

➡ AP రాజధాని పూలింగ్‌కి 3km దూరంలో గుంటూరు - అమరావతి రోడ్ దగ్గరలో లాండ్ కన్వర్షన్, బ్యాంక్ లోన్, బోరు నీరు, గేట్, ఫెన్సింగ్, గజం 7000 to 8500/-, సంప్ర॥ 7730099126, 99594 19044.
AAA-8209

అద్దెకు

➡ గుంటూరు సిటీలోని బ్రాడీపేట 4వ లైన్, శంకర్ విలాస్ హోటల్ ఎదురు గల రఘుమెన్షన్ నందు 2nd ఫ్లోర్‌లో 1500 Sq.ft అద్దెకు కలదు. సంప్ర॥ 94405 77349.
AJG-184495

గోల్డ్ ఫైనాన్స్

➡ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌ను బట్టి రేటు. స్పాట్ క్యాష్ సెల్ : 77801 13535
AJB-181877

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181876

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

నెట్ స్లో.. బోధన ఎలా?

● ప్రవీణ్ ప్రకాశ్‌కు స్పష్టం చేసిన ఉపాధ్యాయులు
● జిల్లాలోని పాఠశాలల తనిఖీ
● ఉపాధ్యాయులకు శిక్షణ లేమిపై కమిషనర్ ఆరా
● గడ్డిపాడు పాఠశాలలో అదనపు బెంచీలపై ఎంఈవోపై ఆగ్రహం


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీలకు వచ్చిన ప్రవీణ్‌ప్రకాశ్ చిత్రంలో ఆర్ఐవో జుబేర్, ప్రిన్సిపాల్ సునీత తదితరులు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 9: నెట్ స్పీడు లేకుంటా ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డుల ద్వారా బోధన సాధ్యం కావడం లేదని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ శుక్రవారం జిల్లాలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత పెదకాకాని జడ్పీస్కూల్‌ను శుక్రవారం సందర్శించారు. పెదకాకాని జడ్పీ స్కూల్ ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డులు వినియోగించకుండా బోధన చేయడాన్ని ఆయన పరిశీలించారు. నెట్ స్పీడులేని కారణంగా సాధారణ బోర్డులపైనే బోధన అందిస్తున్నామని ఉపాధ్యాయులు సమాధానం చెప్పారు. అనంతరం రూరల్ మండలంలోని గడ్డిపాడు పాఠశాలను సందర్శించారు. అక్కడ అవసరానికి మించి ఉన్న బెంచీలను పరిశీలించారు. వెంటనే అవసరమైన చోటకు తరలించాలని లేకుంటే ఎంఈవో జీతం నుంచి బెంచీల ఖర్చును రికవరీ చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. నాడు నేడు పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్వోప్లాంట్, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత, ఇంటర్ బోర్డు ఆర్ఐవో జీకే జుబేర్ తదితరులతో విడివిడిగా మాట్లాడారు. ప్రయోగ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, నాడు నేడు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి, డీఈవో పి.శైలజ, సమగ్రశిక్ష పీవో విజయలక్ష్మి ఉన్నారు.


పెదకాకాని జడ్పీస్కూల్ వద్ద ప్రవీణ్‌ప్రకాశ్ కాన్వాయ్

మంత్రుల కాన్వాయ్ తలిపిస్తూ పర్యటన..

పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ పర్యటన మంత్రుల పర్యటనకు ధీటుగా సాగింది. ఆయన వెంట అధికార గణం కార్లు బారులు తీరడంతో మంత్రుల కాన్వాయ్‌ని తలపించింది. పెదకాకాని జడ్పీస్కూల్ వద్ద నుంచి కాన్వాయ్ ప్రయాణిస్తున్న వైనాన్ని కొంతమంది ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ నయాదందా

● ధూళిపాళ్ల నరేంద్రకుమార్


మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్రకుమార్, పక్కన రాజామాస్టార్

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దందాలకు తెరతీశారని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ విమర్శించారు. అరండల్‌పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయం కంటే తన సొంత ఆదాయమే లక్ష్యంగా మైనింగ్ అనుమతులు తనకు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులకు మైనింగ్ అప్పగించేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. ఇప్పటికే 6 జిల్లాల్లో తన బినామీలైనవారికి మైనింగ్ కట్టబెట్టారన్నారు. ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి మనుషులకు కట్టబెట్టి, ఆ తరువాత కడప, అనంతపురం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో బినామీలకు మైనింగ్ కట్టబెట్టారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏఎంఆర్ వాళ్లకు మైనింగ్ అనుమతి వచ్చింది. నెలకు రూ.10 కోట్లకు పాట పాడిన వారు వాళ్లంతట వాళ్ల బిల్లులు ముద్రించి రవాణా చేస్తున్నారు. తప్పుడు క్యూఆర్ కోడ్‌లు ముద్రించి మోసం చేస్తున్నారన్నారు. పాట పాడినప్పుడు చెల్లించిన సెస్ తప్ప ఆ తరువాత ఎవరూ చెల్లించలేదన్నారు. ఈ బిల్లులను పెట్టి ప్రభుత్వం నుంచి మినహాయింపులు, దొంగ బిల్లులు పెట్టి చెక్‌పోస్టుల ద్వారా అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నెలకు రూ.10 కోట్లు దోచుకుంటున్నారన్నారు. ఇలా ప్రతి నెలా ఒక్కో జిల్లా నుంచి అనధికారికంగా రూ.10 కోట్లు చొప్పున 60, 70 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతున్నాయన్నారు. మైనింగ్ ట్రాన్స్‌పోర్ట్ చేసేవాళ్ళు టీడీఎస్ వసూళ్లు చేసి వాటిని ఇన్‌కమ్ టాక్స్ శాఖకు ఇవ్వకుండా వాటిని తాడేపల్లికి తరలిస్తున్నారన్నారు. జిల్లాకు మినరల్ ఫండ్ ఒక్క రూపాయి కూడా రావడం లేదన్నారు. వైసీపీ దోపిడీలు, అక్రమ వసూళ్లపై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని రాష్ట్రం నుంచి పారదోలటానికి సిద్ధంగా ఉన్నారని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో దాసరి రాజామాస్టారు, కంచర్ల శివరామయ్య, షేక్ ఫిరోజ్, పులివర్తి వెంకటేశ్వరరావు (హజార్) తదితరులు పాల్గొన్నారు.

ఇజ్‌తిమా సభకు టీడీపీ సంపూర్ణ సహకారం

● మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్


ఇజ్‌తిమ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, ఫిబ్రవరి 9: నంబూరు- కొప్పురావూరు గ్రామాల సరిహద్దులో ఈనెల 10, 11 తేదీల్లో జరిగే దీన్ ఇజ్‌తిమా సభ ఏర్పాట్లను పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరిశీలించారు. శుక్రవారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించి ముస్లిం మతపెద్దలు, నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని జరిపించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలంతా తరలివచ్చి ఒకే చోట ప్రార్థన జరిపించడం ఆనందదాయకమన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున సభ నిర్వహణకు కావలసిన సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దేశం నాయకులు కూసం బ్రహ్మారెడ్డి, కుక్కల మల్లికార్జునరావు, తాళ్ల శ్రీనివాసరావు, వలివేటి మురళీకృష్ణ, ముస్లిం నాయకులు, సంఘ పెద్దలు, యువత పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ కోసం రహదారి దిగ్బంధం


వైఎస్సార్ ఆసరా పంపిణీ కోసం తెనాలి - చెరుకుపల్లి ప్రధాన రహదారిపై వేసిన టెంట్‌లు

అమృతలూరు, ఫిబ్రవరి 9: అధికార పార్టీ నాయకులు, అధికారులు ఆసరా చెక్కుల పంపిణీ సభను తెనాలి-చెరుకుపల్లి ప్రధాన రహదారిపై ఏర్పాటుచేయడంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ఇరుకురోడ్డు గుండా ట్రాఫిక్ మళ్లించారు. దీంతో కొన్ని గంటలపాటు ఆర్టీసీ బస్సుల రాకపోకలను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ప్రధాన రహదారిపై టెంట్లు వేసి సభ నిర్వహించడం ఏమిటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే చెక్కుల కోసం వచ్చిన మహిళలకు భోజన తయారీ ఏర్పాట్లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఆసరా చెక్కుల పంపిణీ..

మహిళల అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యం అని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండల కేంద్రం అమృతలూరు వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత చెక్కులను డ్వాక్రా సంఘ గ్రూపులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అశోక్‌బాబు మాట్లాడుతూ మండలంలోని గ్రూపులకు రూ.35 కోట్లు నాలుగు విడతల్లో మాఫీ చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ రాపర్ల నరేంద్రకుమార్, సర్పంచ్ దేవరకొండ రాము, యలవర్తి సురేష్‌బాబు, భట్టుమోషే, జడ్పీటీసీ లావణ్య, ఎంపీడీవో స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	130, 139,150
చికెన్ విత్ స్కిన్	248.00
చికెన్ స్కిన్ లెస్	258.00

రోడ్డుప్రమాదంలో సెలూన్ షాపు నిర్వాహకుడి మృతి


శివనాగేశ్వరరావు ఫైల్‌ఫొటో

తెనాలి రూరల్, ఫిబ్రవరి 09: రోడ్డు ప్రమాదంలో సెలూన్ షాపు నిర్వాహకుడు మృతి చెందిన ఘనటపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని అంగలకుదురుకు చెందిన చింతలపూడి శివనాగేశ్వరరావు (33) తెనాలిలో సెలూన్ షాపు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి షాపు మూసివేసి తన ద్విచక్రవాహనంపై ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. తెనాలి - అంగలకుదురు మార్గ మధ్యలో నెంబరు ప్లేట్ లేని లారీ అతడి వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలతో ఘటనా స్థలంలోనే శివనాగేశ్వరరావు మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరరావు తెలిపారు.

ఉత్సవాలకు కొండవీడు ముస్తాబు

యడ్లపాడు, ఫిబ్రవరి9: ప్రపంచ పర్యాటక ప్రదేశంగా గుర్తింపు పొందిన కొండవీడు.. ఉత్సవాలకు సిద్ధమైంది. శని, ఆదివారాలు రెండు రోజుల పాటు జరగనున్న ఈ కొండ పండుగకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న ఈ ఫెస్టివల్‌లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కొండవీడులో మకాం వేసి అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు. హెలికాప్టర్ రైట్ ట్రెయిల్ రన్‌ను శుక్రవారం కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజా నాయక్, ఆర్డీవో సరోజిని, యడ్లపాడు మండల రెవెన్యూ, మండల ప్రజా పరిషత్, విద్యుత్ శాఖలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.


హెలికాప్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శివ శంకర్

ఆర్థిక క్రమశిక్షణ లేని రాష్ట్ర బడ్జెట్

● కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 9: రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌గా ఉందని మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం ఎంత? దేని ద్వారా వస్తుంది? ఖర్చులు ఎంతన్నది? కనీసం స్పష్టత లేని విధంగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేలా బడ్జెట్ ఉందని తెలిపారు. ప్రభుత్వం చేసిన రూ.9 లక్షల కోట్ల అప్పు ఎవరి జేబుల్లోకి వెళ్ళిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో చూపించిన కేటాయింపులకు తగ్గట్టు ఖర్చులు లేకనే రైతులు పంటల సాగుకు దూర మవుతున్నారన్నారు. డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లుగా చెపుతున్న ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ చార్జీల వడ్డనలో ఎక్కడా రాజీ పడడం లేదన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. వైద్యం కోసం ఎంతో చేస్తున్నామని చెప్పుకొనే జగన్ ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం ఆరోగ్యశ్రీకి అంతంత మాత్రంగానే నిధులు కేటాయించారన్నారు. రూ.35లక్షల పొదుపు సంఘాలకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య పెంచాల్సింది పోయి తగ్గించారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు కుదించటం ఏంటని? ప్రశ్నించారు. చేనేతలు తీవ్ర కష్టాల్లో ఉంటే ఈ బడ్జెట్‌లో వారికి కనీసం సంతృప్తి చెందే ప్రకటన చేయలేదన్నారు. సామాన్యుడికి ఏ మాత్రం ఉపయోగం లేని విధంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగుజాతికి గర్వకారణం

● గల్లా జయదేవ్

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని గుంటూరు పార్లమెంట్ సభ్యుడు గల్లా జయదేవ్ అన్నారు. పీవీకి భారతరత్న రావడంపై శుక్రవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. పీవీ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని, దేశంలో సంస్కరణలకు ఆద్యుడు ఆయనేనని కొనియాడారు. తెలుగుజాతి అణిముత్యం భారతరత్న పొందడం తెలుగు వారు అందరూ గర్వించదగిన విషయమన్నారు. పీవీ నరసింహారావుతో పాటు మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత ఉద్యమ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించటం పట్ల కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

పీవీకి భారతరత్న ఇవ్వటం గర్వకారణం


ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, ఫిబ్రవరి 9: తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వటం తెలుగు వారందరికి గర్వకారణమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన పీవీకి ఆలస్యంగానైన తగు న్యాయం జరిగిందని ఆయన అన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా ప్రతి తెలుగువాడు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారని తెలిపారు. ఈనాటికి పీవీకి గుర్తింపు లభించటం తెలుగువారందరికి లభించినట్లుగా భావించాలని ఆయన పేర్కొన్నారు. భారత హరిత ఉద్యమ పితామహుడు ఎంఎస్ స్వామినాథులకు భారత రత్న పురస్కారం లభించటం హర్షదాయకమన్నారు. స్వామినాథన్ ఫౌండేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఎంతో అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

సర్వేలలో టీడీపీ, జనసేన విజయం స్పష్టం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 9: రాష్ట్రంలో రాబోతున్నది తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభంజనమేనని మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తాజా సర్వేలు అదే విషయం స్పష్టం చేస్తున్నాయని, జగన్ ఓటమిని ముందే ఖరారు చేస్తున్న మరో సంకేతం ఇది అన్నారు. ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్న విషయమే ఇండియా టుడే సర్వేలో మరోసారి తేటతెల్లమైందన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చిన ధరల మంటలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వైపు విధ్వంసం, మరో వైపు అరాచకం తప్పా పాలన తెలియని జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారని, అభివృద్ధిలో పాతాళానికి పడవేసి ధరల మంటల్లో దేశంలో నెంబరు స్థానంలో నిలిపారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. సంక్షేమం పేరిట బటన్ నొక్కుతున్నా అని డ్రామాలుడుతూ రూపాయి ఇచ్చి పది రూపాయలు కొట్టేస్తూ అన్ని వర్గాల ప్రజలను రోడ్ల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఐదు సంవత్సరాల పాలన ఎలా ఉందో షాక్ కొడుతున్న కరెంటు బిల్లులు, మంట పుట్టిస్తున్న పెట్రోల్, డీజిల్ ధరలు, వాతలు తేలేలా చేస్తున్న వివిధ పన్నులు, రిజిస్ట్రేషన్ చార్జీలే నిదర్శనమని అన్నారు. భవిష్యత్ బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీ, జనసేనకు మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు.

పలువురు ఈవోలకు ఉద్యోగోన్నతి

గుంటూరు(కార్పొరేషన్), ఫిబ్రవరి 9: దేవదాయ శాఖలో ఫస్ట్ గ్రేడ్ ఈవోలుగా పనిచేస్తున్న పలువురు అధికారులకు అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పదోన్నతి పొందిన అధికారులు నూతన పోస్టుల్లో చేరారు. బాపట్ల జిల్లా కొల్లూరు గ్రూప్ దేవాలయాల ఈవోగా పనిచేస్తున్న వి.అనుపమను గుంటూరు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించారు. గుంటూరు శారదానికేతన్ ఈవోగా ఉన్న సైదమ్మ బాయిని అడిగొప్పుల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఏసీగా బదిలీ చేశారు. నందివెలుగు గ్రూప్ దేవాలయాల ఈవో నల్లకాలువ శ్రీనివాస్‌రెడ్డిని కోటప్పకొండ ఏసీగా నియమించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డిని అదే దేవస్థానం ఏసీగా నియమించారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 1,07,077 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,23,756 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 79,736 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	15000	17000
334	10000	21500	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు.5	11000	17000	తేజ	9000	22200
273	13500	16000	బ్యాడిగి	11000	20000
341	11500	22100	దేవనూరుడీలక్స్	13000	20000
4884	12000	16200	తెల్లకాయలు	5000	12000

సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214



NIRMALA HIGH SCHOOL
First ever ICSE School in Palnadu Dist
WE ARE HIRING
Join Our Team
Competent Teachers for the Session 2024-25
PRE- PRIMARY
Graduates with NTT/ Montessori Training
PRIMARY
(PRT- English, Science, Maths, Social, Hindi, Computers) Graduates with B.Ed. and 3 plus years of experience
SECONDARY
(TGT- English, Maths, Science, Hindi, Social, Telugu, Computers) Graduates / Post Graduates with B.Ed. and 3 plus years of experience.
ART & CRAFT
Graduate in Fine Arts with 3 plus years of experience.
PET
Graduate with B.P.Ed/ M.P.Ed with 3 plus years of experience.
RECEPTIONIST
Graduate with Good English Communication Skills, Pleasing personality and computer literacy with work experience.
LIBRARIAN
Master in Library and Information Science with 3 plus years of experience
▪ DANCE & MUSIC TEACHERS
▪ GRAPHIC DESIGNER, DATA ENTRY OPERATOR & RECORD ASSISTANT
Attractive salaries are offered
APPLY NOW hr.nirmalavnk@gmail.com
More Info : 9063070362, 9494262815
Nirmala Nagar, Vinukonda, Palnadu (Dt), Andhra Pradesh | www.nhsvnk.com

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



ట్యాంక్‌లో నీటి నిల్వను పరిశీలిస్తున్న కమిషనర్ రామచంద్రారెడ్డి తదితరులు

సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ను పూర్తి స్థాయిలో నింపాలి

● మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి

బాపట్ల, ఫిబ్రవరి 9 : తాగునీటి పథకానికి సంబంధించిన సమ్మర్‌స్టోరేజి ట్యాంక్‌ను పూర్తి స్థాయి నీటితో నింపాలని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ను ఫిటిఛానల్ నుంచి ఇంజన్ల సాయంతో నింపే ఏర్పాటు చేశారు. మొత్తం 17 మోటర్లు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో నీటిని డంప్ చేస్తున్నారు. 10అడుగుల డెడ్ స్టోరేజికి చేరిన చెరువును శుక్రవారం నాటికి 18 అడుగుల వరకు నింపగలిగారు. మొత్తం 24 అడుగుల సామర్థ్యం గల ఈ చెరువును పూర్తి పరిమాణంలో నింపేవిధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పట్టణ ప్రజలకు రోజుమార్చి రోజు తాగునీటిని సరఫరా చేస్తున్న అధికారులు చెరువును పూర్తిగా నింపిన తర్వాత ప్రతిరోజు సరఫరా చేసేవిధంగా చర్యలు చేపడుతామని కమిషనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా పట్టణ ప్రజలకు రోజుమార్చి రోజు నీరు ఇవ్వటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డ్రైనేజీలు శుభ్రం చేయాలి : కమిషనర్

బాపట్ల, ఫిబ్రవరి 9 : డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 23వవార్డు ఉమ్మారెడ్డి సరోజినీ కాలనీ, వివేకానందకాలనీలలో డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండటంపై సిబ్బందికి సూచనలు చేశారు. డ్రైనేజీలో వ్యర్థాలు తొలిగించి నీరు ముందుకు వెళ్ళే విధంగా చూడాలన్నారు. చెత్తనిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచేవిధంగా కార్మికుల ద్వారా పనిచేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఉమామహేశ్వరరావు, శానిటరి సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్‌కు భారతరత్న ప్రకటించటం హర్షణీయం

● బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్‌డీన్ డాక్టర్ శ్రీనివాసరావు

బాపట్ల, ఫిబ్రవరి 9 : భారతదేశ హరిత విప్లవ పితామహుడిగా కీర్తించబడిన డాక్టర్ ఎం.ఎస్.స్వామినాధన్‌కు కేంద్రప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించటం హర్షణీయమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ విషయమై శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2006లో బాపట్ల వ్యవసాయ కళాశాల డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనటమేగాక డాక్టర్ బివినాధ్ ఆడిటోరియం శంకుస్థాపనలో ఆయన పాలుపంచుకున్నారని తెలిపారు. ఎవర్‌గ్రీన్‌రెవల్యూషన్ భావనతో ఆఖరి క్షణం వరకు తన జీవితాన్ని వ్యవసాయ రంగానికే అంకితం చేసిన వీరు 84 డాక్టరేట్‌లు పొంది ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. అధిక దిగుబడులను ఇచ్చే వరి, గోధుమ వంగడాలను సృష్టించి భారతీయ వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన స్వామినాధన్‌కు భారతరత్న పురస్కారాన్ని ఇవ్వటం ద్వారా అన్నదాతను గౌరవించినట్లైందన్నారు.

అధికారులు ప్రజలకు మెరుగైన సేవలందించాలి : గొట్టిపాటి

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : కర్లపాలెం మండలంలో నూతన అధికారులుగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జనార్దన్, ఎంపీడీవో నేతాజీలు మండల ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆశిస్తున్నామని కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ అన్నారు. కర్లపాలెంలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై జనార్దన్, ఎంపీడీవో నేతాజీలను జనసేన నాయకులతో కలిసి శుక్రవారం గొట్టిపాటి శ్రీకృష్ణ పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపామని శ్రీకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, రాంబాబు, రాధాకృష్ణ, వీరాంజనేయులు, రామారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన శ్రీ ఆదెళ్ళ శివ కుమార్ S/o. స్వర్గీయ ఆదెళ్ళ శ్రీరామమూర్తి గారు బెంగుళూరు వారి సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ సోదరుడు ఆదెళ్ళ యోగార్జున కుమార్ మా క్లయింట్‌కు సంబంధించిన ఆస్తులకు తప్పుడు అగ్రిమెంట్లు చేసి డబ్బు కాజేయగా దానికి సంబంధించి బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్లో FIR 60/2012, FIR 61/2012 నమోదు చేయబడ్డాయి. అప్పటి నుంచి సదరు ఆదెళ్ళ యోగార్జున కుమార్ గత 13 ఏళ్లగా బాపట్లలో కనిపించకుండా పోలీసులకు తప్పించుకుని తిరుగుతున్నాడు. మా క్లయింట్‌కు వారి నానమ్మ గారు తండ్రి గారి ద్వారా సంక్రమించిన జాయింట్ ఆస్తులు శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఈ కారణంగా పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా ఆదెళ్ళ యోగార్జున కుమార్ ఈ నోటీసు వెలువడిన 14 రోజుల్లోగా బాపట్లకు వచ్చి భాగ పంపిణీ చేసుకొననిచో తదుపరి చట్టబద్ధమైన చర్యలు ద్వారా భాగపంపిణీ చేసుకోవటం జరుగుతుందని తెలియచేయటమైనది.

ఇట్లు : తిన్నలూరి కొండయ్య, B.Com, BL, అడ్వకేట్, తెనాలి.

శివాలయంలో భక్తుల విశేష పూజలు

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : కర్లపాలెం పంచాయతీ ఆగ్రహారంలోని శ్రీగంగాగౌరిసమేత బదరికేదారేశ్వరి శివాలయంలో మాల ధరించిన స్వాములతోపాటు భక్తులు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. శివస్వాముల ఆధ్వర్యంలో ఆట్ల హరిబాబురెడ్డి, సరోజినీ దంపతులు విశేష పూజలు చేశారు. స్వాములకు చద్ది కార్యక్రమాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవనీత్‌రెడ్డి, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ- టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, ఫ్లాట్.నం.102, 1వ అంతస్తు, శ్రీ వెంకట నివాసం అపార్ట్‌మెంట్, రాజీవ్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001 మరియు శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర,డి.నం. 8-466, ఫ్లాట్.నం.404, శ్రీనిలయం, నిర్మల్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002 మరియు శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర,ఫ్లాట్.నం.304, నిర్మల్ హైట్స్, 1వ లేన్, నిర్మల్‌నగర్ పార్క్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. నం.2) శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసులు ఫ్లాట్.నం.102, 1వ అంతస్తు, శ్రీ వెంకటనివాసం అపార్ట్‌మెంట్, రాజీవ్‌నగర్,ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002.మరియు శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసులు డి.నం. 8-466, ఫ్లాట్.నం.404, శ్రీనిలయం,నిర్మల్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002 మరియు శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసులు, ఫ్లాట్.నం.304, నిర్మల్ హైట్స్, 1వ లేన్, నిర్మల్‌నగర్ పార్క్, ఒంగోలు, ప్రకాశంజిల్లా-523002. వారు 07.02.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 06.02.2024 నాటికి రూ.88,43,559/- (రూపాయలు ఎనభై ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఐదు వందల యాభై తొమ్మిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూలు-ఎ: (శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదరకు చెందిన ఆస్తి) షెడ్యూలు ఆస్తిలోని తూర్పు వైపు పోర్షన్, 1,120 చ.గ.లోనుండి డి.నం. 3-90 దగ్గర, సర్వే.నం.997/1 ఎస్‌ఎన్ పాదు గ్రామం, గంగవరం శివారు, ఎస్‌ఎన్‌పాదు పంచాయతీ, ఎస్‌ఎన్‌పాదు మండలం, ఎస్‌ఎన్‌పాదు సబ్‌రిజిస్ట్రేషన్, ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ దానిపై గల ప్రస్తుత మరియు భవిష్య నిర్మాణాలు గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్, దక్షిణం: షేక్ మౌలాలి స్థలం, పశ్చిమం:కంకిపాటి పద్మావతికి అమ్మిన స్థలం, ఉత్తరం: గ్రంధి సీతారామయ్య మరియు మాది వెంకటేశ్వర్లు స్థలం. ఈ సరిహద్దులలో 72 గడిల స్థలంలో విస్తీర్ణం 5,184 చ.అ. లేదా 576 చ.గలు లేదా 478.08 చ.మీ.

రిజర్వు ధర: రూ. 1,00,00,000/-
(రూపాయలు ఒక కోటి మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
01-03-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, 37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసుప్లాజా, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం. ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్‌నం.08592-282912, సెల్ నం.9347078104

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, 37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసుప్లాజా, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదిన మ.02.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదిన మ.03.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చులన్నీ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 08.02.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమే

● జగన్‌ను గద్దె దించేందుకు సిద్ధం కావాలి
● ఎమ్మెల్యే అనగాని సోదరుడు శివప్రసాద్



పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు శివప్రసాద్

రేపల్లె, ఫిబ్రవరి 9 : రానున్న ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా సిద్ధం కావాలని ఎమ్మెల్యే అనగాని సోదరుడు శివప్రసాద్ అన్నారు. నిజాంపట్నం మండలం కూచినపూడి గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు బ్రతికే పరిస్థితి లేదని, తీరప్రాంతంలో ఒక్క రోడ్డుపైన పార మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. అభివృద్ధి చెయ్యకపోగా ఇసుక,మట్టి, మాఫియాలకు అడ్డాగా చేశారన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, పార్టీ మండల అధ్యక్షులు ఓగిబోయిన వెంకట్‌యాదవ్, నియోజకవర్గ యువత అధ్యక్షుడు కొలసాని రాము, బొమ్మిడి రామకృష్ణ, శొంఠి శ్రీనివాసరావు, యల్లయ్య, గుర్రం మురహరిరావు, కేసన సురేంద్ర, కూచిపూడి మోహన్‌రావు, మేకా రాజేష్‌కన్నా పాల్గొన్నారు.

రేపు రైతు సేవా కేంద్రం శంకుస్థాపన

బాపట్ల, ఫిబ్రవరి 9 : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఈనెల 11వ తేదిన అలమ్ని హౌస్ ప్రారంభోత్సవం, రైతు సేవ కేంద్రం శంకుస్థాపన జరుగుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారం నిర్మించిన అలమ్ని హౌస్ ఆదివారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి ప్రారంభిస్తారన్నారు. మాజీ ఉపకులపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధనరెడ్డి, విశ్వవిద్యాలయం అధికారులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు.

బాపట్ల అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా : చార్వాక

బాపట్ల, ఫిబ్రవరి 9 : బాపట్ల అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్దమైనట్లు అంటరానితన నిర్మూలన పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.చార్వాక తెలిపారు. ఈవిషయమై శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లుగా ఉన్న ఎస్సీఎస్టీబీసీ, మైనార్టీల హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నానన్నారు. సమావేశంలో ఎరుకుల హక్కుల పోరాటసమితి రాష్ట్రాధ్యక్షులు ఎన్.మోహన్ కుమార్ ధర్మా, మాలమహానాడు రాష్ట్ర అధికారప్రతినిధి శీలం రోజన్ బాబు, దళిత గిరిజన జేఏసి అధ్యక్షులు కె.వెంకట్, మాలమహానాడు బాపట్ల జిల్లాయూత్ అధ్యక్షులు మంచాల ఆనంద్, దళిత మహిళానాయకురాలు దాసరి లక్ష్మీ, బాపట్ల టౌన్ ఎఎన్‌పిఎస్ అధ్యక్షులు కుమ్మరి శామ్యూల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు తగరపు రవికుమార్, క్రైస్తవ సంఘనాయకులు దుడ్డు ప్రసన్నబాబురావు, నక్కా శివాజి పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు దుప్పట్లు పంపిణీ

బాపట్ల, ఫిబ్రవరి 9 : కోన చారిటబుల్ ట్రస్ట్ అవ్వా తాతలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. పట్టణంలోని 24వ వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం పెన్షన్‌దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇమ్మడిశెట్టివారిపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ పేదకుటుంబాల వారికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అడే క్యాత్రిన్‌రాజు, చింతల రాజశేఖర్, సికె.నాయుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా 25వవార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి కోన విజయ్ పాల్గొని పెన్షన్‌దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, షేక్ సయీద్ పీర్, నక్కా వీరారెడ్డి, డే. క్యాత్రిన్‌రాజు ఆదిలక్ష్మీ, జోగి రాజా, షేక్ అఫ్జల్, ఇనగలూరి మాల్యాద్రి, నర్రావుల వెంకట్రావు, అడే చందు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్‌దారులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

జూనియర్ కళాశాలల అధ్యాపకులకు ఓరియంటేషన్ తరగతులు

బాపట్ల,ఫిబ్రవరి 9 : జిల్లాలోని జూనియర్ కళాశాలల సైన్స్ అధ్యాపకులకు, ప్రధానాచార్యులకు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ప్రాక్టికల్స్ ఎగ్జామినేషన్స్ సంబంధించి ఓరియంటేషన్ తరగతి శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన ఈకార్యక్రమానికి డీసీ కన్వీనర్, డీవీఈవో ఎర్రయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఈనెల 11 నుంచి 20 వరకు రెండు విడతలుగా జరుగుతున్నందున పాల్గొనే వారు విధులు గురించి తెలుసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా ఆర్ఐవో సైమన్ విక్టర్, అన్నికళాశాలల ప్రిన్సిపాళ్ళు, సైన్స్ అధ్యాపకులు, డీఈసీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీబగళాముఖి అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే రవీంద్రరెడ్డి

పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి 9 : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో కమలాపురం ఎమ్మెల్యే పోచం రవీంద్రరెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు మోదుగుల ప్రభాకరరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తిలు వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో పి.శివరామ ప్రసాద్, సాయికార్తీక్, సాయిస్వప్న తదితరులు ఉన్నారు.

రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలి

బాపట్ల, ఫిబ్రవరి 9 : వాహనచోదకులు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి డివివి రంగారావు తెలిపారు. 35వ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా రవాణా శాఖా ఆధ్వర్యంలో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో రంగారావు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేంద్ర, అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ టి.రాజశేఖర్ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలు పొలాలకు సంజీవనులు

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాలు రైతుల పొలాలకు సంజీవనులని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. మండలంలోని నల్లమోతువారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ ఆహారభద్రతా మిషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న ఎరువులు ట్రైకోడర్మా, ఎల్లోస్టిక్‌ను జేడీఏ లక్ష్మీ, ఏవో సుమంత్‌లతో కలిసి సాంబశివరావు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి : ఎంపీడీవో

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని ఎంపీడీవో కొక్కిలిగడ్డ నేతాజి అన్నారు. వైఎస్సార్ చేయూత నాల్గొవ విడత పంపిణీ కార్యక్రమంపై మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం వీవోఏలకు, వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్‌లకు సమన్వయ అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, సీసీలు పూర్ణచంద్రరావు, శివకోటేశ్వరరావు, అకౌంటెంట్ లక్ష్మీ, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డ్వాక్రా వీవోఏలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఫౌండేషన్‌తో పేదలకు చేయూత

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : కర్లపాలెం పంచాయతీ పరిధిలోని ముస్లిం పేదలకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వలితో కలిసి కర్లపాలెం ఉపసర్పంచ్, ఫౌండేషన్ అధ్యక్షుడు పఠాన్ అహ్మాద్‌బాషా శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు.



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలరావు

చీకటి జీవోను రద్దు చేయాలి

● బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన గోపాలరావు

రేపల్లె, ఫిబ్రవరి 9 : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని ప్రభుత్వం పునరాలోచించి తీసివేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన గోపాలరావు అన్నారు. న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారానికి 36వ రోజుకు చేరింది. సీపీఐ ఎంఎల్ నాయకులు మద్దతు తెలిపారు. ఈదీక్షా శిబిరంలో ఎం.శోభారాణి, జే.సుబ్బారావు, కె.నాగరాజు, ఎం.ఈశ్వరరావు, బి.సాంబశివరావు, వీరరాఘవయ్య, రాజారత్నమ్మ కూర్చొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టైటలింగ్ చట్టం 27/22ను రద్దు చేయకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు సుబ్బారావు, ఐజ్, ఆళ్ళ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి వెల్లటూరు తిరునాళ్ళ ఉత్సవాలు

భట్టిప్రోలు, ఫిబ్రవరి 9 : మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఉన్న శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధిగణపతిస్వామి కల్యాణ మహోత్సవాలు ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు జరగనున్నాయని వంశపారంపర్య ధర్మకర్తలు తాడికొండ వంశస్తులు తెలియజేశారు. వెల్లటూరు తిరునాళ్ళుగా పేరుగాంచిన స్వామివార్ల కల్యాణోత్సవాలలో భాగంగా ఈనెల 11న ధ్వజారోహణ, 12న సిద్ధిగణపతి స్వామివారిని పెండ్లి కుమారునిగా చేయుట, 13న అంగరంగం వైభవంగా స్వామివార్ల కల్యాణం, 14న దేవస్థాన ప్రాంగణంలో ఉన్న శ్రీ కామేశ్వరీ అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, శేష వాహనం, 15న రాత్రి స్వామివార్ల దివ్య రథోత్సవం, తిరునాళ్ళ, 16న ధ్వజావరోహణతో ఉత్సవాల ముగింపు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు.

పీవీకి భారతరత్న పురస్కారంపై పలువురి హర్షం

వేమూరు, ఫిబ్రవరి 9 : దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన మాజీ ప్రధాని బహుబాషా కోవిదుడు రచయిత పీవి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడంపై పలువురు హర్షం వెలిబుచ్చారు. సంపన్న కుటుంబంలో పుట్టి సొంత ఆస్తులను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తిగా ఆయనను పలువురు కొనియాడారు. హర్షం వెలిబుచ్చిన వారిలో ప్రొఫెసర్ సజ్జ విశ్వనాథ్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివకుమార్, ఆల్ ఇండియా అర్చక ఫెడరేషన్ ఆంధ్రరాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.శ్రీనివాసమూర్తి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాములపాటి సత్యనారాయణమూర్తి, ధార్మిక ప్రచారక్ కలగా శ్రీనివాసరావు, వివేకానంద, విద్యావహార్, కరస్పాండెంట్ కె.బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

మూడు గ్రామాల్లో గ్రామదర్శిని

కొల్లూరు, ఫిబ్రవరి 9 : మండల పరిధిలోని దోనేపూడి, పెసర్లంక, అనంతవరం గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించారు. దోనేపూడి శివారు కోటిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి కుళాయి పని చేయడం లేదని గుర్తించారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయగా ఓ కేంద్రంలో కేవలం ఇద్దరు చిన్నారులే ఉండటంతో అక్కడ ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసి ఒక చోట కేంద్రం నిర్వహణ చేయాలని ప్రత్యేక అధికారి దీనదయాళ్ సూపర్‌వైజర్ నగరాజకుమారికి సూచించారు. కోటిపల్లి, దోనేపూడిలో ఉన్న జగనన్న లేఅవుట్లలో మెరక చేయాలని లబ్దిదారులు ఆయనను కోరారు. పెసర్లంకలో రహదారి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, రహదారి, డ్రైనేజీ నిర్మాణాలు చేయాలని గ్రామస్తులు కోరారు. అనంతవరం జగనన్న లేఅవుట్‌లో అప్రోచ్ రోడ్లు వేయాలని లబ్దిదారులు ప్రత్యేక అధికారిని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఈవోపిఆర్‌డి రవిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



దోనేపూడిలో అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి దీనదయాళ్

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చుండూరు ఫిబ్రవరి 9 : మండలంలోని చుండూరు, యడ్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎఈ అర్జునరావు తెలిపారు. లైన్లు మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

● కొల్లూరు, ఫిబ్రవరి 9 : విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఏర్పడుతుందని కొల్లూరు విద్యుత్ శాఖ ఏఈ కె.సుధాకరబాబు శుక్రవారం తెలిపారు. కొల్లూరు, జువ్వలపాలెం సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కుమార్తె అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు

బాపట్ల, ఫిబ్రవరి 9 : భర్తవేధింపులు తాళలేక తన కుమార్తె ఇంట్లో నుంచి కనిపించకుండా వెళ్ళిపోయిందని కొండేపు వెంకటేశ్వర్లు శుక్రవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ యు.శ్రీనివాసులు తెలిపిన వివరాలు ప్రకారం బాపట్ల 12వవార్డు యాదవపాలేనికి చెందిన చిప్పలపల్లి శ్రీనివాసరావు ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయి ప్రస్తుతం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్‌లో పని చేస్తున్నాడు. యాదవపాలెంలోనే నివాసం ఉంటున్న అల్లుడు శ్రీనివాసరావు, తన కుమార్తె శివనాగులను కొట్టటం, తిట్టటం చేస్తుండటంతో ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం

కర్లపాలెం, ఫిబ్రవరి 9 : మండలంలోని పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల రెడ్డి అనే యువకుడు తన గృహంలో విక్రయించేందుకు నిల్వ ఉంచిన 41 మద్యం క్వార్టర్ బాటిళ్లను కర్లపాలెం ఎస్ఐ జనార్ధన్ తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. ఈ మేరకు సముద్రాల రెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



ఆనందబాబును సత్కరిస్తున్న కాపు సంక్షేమ సంఘం నాయకులు

ఆనందబాబును కలిసిన కాపు సంక్షేమ సంఘ నాయకులు

భట్టిప్రోలు, ఫిబ్రవరి 9 : కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పానుగంటి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరులోని ఆయన స్వగృహంలో ఆనందబాబును కలసి శాలువాలు పూలమాలలతో సత్కరించి కాపు సంక్షేమ సంఘం తరపున సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రవీంద్రబాబు, నాయకులు పానుగంటి నాగేశ్వరరావు, బచ్చు పవన్‌కుమార్, పడమటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.30 లక్షల నిధులు మురగబెట్టిన మంత్రి నాగార్జున

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా

భట్టిప్రోలు, ఫిబ్రవరి 9 : దళితవాడలో జగ్జీవన్‌రామ్ భవన్ నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం కేటాయించిన రూ.30 లక్షల నిధులను మురగబెట్టి మంత్రి నాగార్జున దళితులకు తీరని ద్రోహం చేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆరోపించారు. పోరుబాట-8 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక బాలశౌరీ కాలనీ దళితవాడలో భవన నిర్మాణాన్ని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా ఉన్న నక్కా ఆనందబాబు దళితవాడలో భవనం నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు కేటాయించారన్నారు. అదే శాఖా మంత్రిగా ఉన్న మేరుగ నాగార్జున సదరు నిధులను ఖర్చు చేయకుండా భవన నిర్మాణం చేపట్టకుండా నిధులు పనికి రాకుండా చేశారన్నారు. నిధులు మురగబెట్టడం దళితుల పట్ల వివక్ష చూపడం కాదా సమాధానం చెప్పే ధైర్యం ఉందా అంటూ మంత్రి నాగార్జునకు సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి సుందరరావు, బట్టు మల్లికార్జునరావు, ఆదిన బసవపున్నయ్య, యడ్ల జయశీలరావు, గొట్టుముక్కల లెనిన్, మాణిక్యారావు, జంగం శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.



బాలశౌరి కాలనీలో విలిచిన భవన నిర్మాణ స్థలాన్ని చూపుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా

ఓటు తొలగింపుపై టీడీపీ నేత ఆగ్రహం

కొల్లూరు, ఫిబ్రవరి 9 : ఓటు తొలగింపుపై టీడీపీ నేత మైనేని మురళీకృష్ణ బీఎల్‌వో, రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన దొడ్డపనేని వెంకటేశ్వరరావు ఓటు తొలగించారని ఆయన దృష్టికి రావడంతో దీనిపై రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఓటర్ల జాబితా పరిశీలన చేసే ఉద్యోగిని ఓటు తొలగింపుపై ప్రశ్నించగా తాను తాత్కాలిక విధులు మాత్రమే నిర్వహించానని తనకేమీ సంబంధం లేదని, బీఎల్‌వోను సంప్రదించాలని దురుసుగా సమాధానం చెప్పడంతో ఆయన ఆగ్రహం చెందారు. బిఎల్‌వోను సంప్రదించి విషయం తెలుసుకోగా రెండు చోట్ల ఓటు ఉందని కొల్లూరుతో పాటు కృష్ణా జిల్లా బాపులపాడులో ఓటు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపించడంతో ఇక్కడి ఓటు తొలగించినట్లుగా చెప్పారు. ఓటరును అడిగి వివరణ తీసుకోకుండా ఇష్టారాజ్యంగా ఓట్లు ఎలా తొలగిస్తారని, సరైన విచారణ లేకుండా ఓటు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను సంప్రదించేందుకు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతరాయుడుతో ఫోన్‌లో సంప్రదించి ఓటు తొలగింపు విషయం వివరించగా తహసీల్దార్ దృష్టికి తీసుకు వెళ్లాలని, అప్పటికి కాని పక్షంలో తనను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ధూళిపూడి కృష్ణ, కోగంటి రాజశేఖర్, కాసరనేని మోహన్ ఉన్నారు.



ఓటు తొలగింపుపై ఫోన్‌లో ఆర్వోతో మాట్లాడుతున్న మురళీకృష్ణ

ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేయాలి

● మండల ప్రత్యేకాధికారి విష్ణుమూర్తి

వేమూరు, ఫిబ్రవరి 9 : ప్రభుత్వ ఉద్యోగులు ఏ స్థాయిలో వారైనా బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రతి ఒక్కరూ సేవా దృక్పదంతో ఉండాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి, మండల ప్రత్యేకాధికారి విష్ణుమూర్తి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని జంపని గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. విష్ణుమూర్తి ముందుగా సచివాయాలను సందర్శించారు. అనంతరం ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల అమలు తీరుపై ఆన్లైన్లో పొందుపరిచిన నివేదికలను, సిబ్బంది హాజరు పట్టిని స్పందన కార్యక్రమంలో అర్జీలకు తగిన పరిష్కారాన్ని ఇవ్వని వాటిపై పరిశీలన జరిపారు. ఇకపై ఎలాంటి పెండింగ్ ఉన్నప్పటికీ సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్థాయిని గుర్తించేందుకు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. అంగన్‌వాడీ కేంద్రం సందర్శించి పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి కేంద్రాల తీరును గురించి సిబ్బంది సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై సిబ్బందిని ప్రశ్నించారు. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవన పనులను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి వివేకానంద, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



జంపని గ్రామ సచివాలయంలో ఉద్యోగులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి విష్ణుమూర్తి

ఈ-క్రాప్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

కొల్లూరు, ఫిబ్రవరి 9 : ఈ-క్రాప్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఏడీఏ అక్తర్ హుస్సేన్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఏడీఏ కొల్లూరు వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి ఏవో ఆర్.వెంకటేశ్వరరావు, సిబ్బందితో ఈ-క్రాప్ నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు రబీలో వేసిన పంట నమోదు చేయాలన్నారు. రైతులు కూడా ఈ నెల 15వ తేదీ నాటికి ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

శింగరకొండలో దశ సహస్ర కదళీఫలార్చన


ప్రసన్నాంజనేయస్వామికి అరటిపండ్లతో చేసిన పూజ

అద్దంకి, ఫిబ్రవరి 9: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం దశ సహస్ర కదళీఫలార్చన నిర్వహించారు. సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం, అభిషేకం నిర్వహించారు. 11 ఆవృత్తములుగా వేదపండితులు, అ ర్చకులు పదివేల అరటిపండ్లతో పూజ నిర్వహించారు. ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన శ్రీన్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించొద్దు!

అద్దంకిటౌన్, ఫిబ్రవరి 9: పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే సౌకర్యాలు, వసతులు సక్రమంగా అందేలా చూడాలని జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి ఇ.తమ్మాజీరావు అన్నారు. శుక్రవారం గ్రామ దర్శిని కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని చూశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని, హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో జీవీ సత్యనారాయణ , ఎంఈవో సుధాకరరావు, హెచ్‌ఎం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ పోటీలకు నాగరాజు ఎంపిక


సిల్వర్ మెడల్‌తో నాగరాజు

చీరాలటౌన్, ఫిబ్రవరి 9: బాపట్ల జిల్లా ఎస్పీ విభాగంలో పనిచేస్తున్న చీరాలకు చెందిన సీహెచ్ నాగరాజు హైదరాబాదులో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ జాతీయస్థాయి షాట్‌పుట్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. త్వరలో ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఆయన ఎంపికయ్యారు.

యద్దనపూడి ఎంపీడీవోగా శివసుబ్రమణ్యం

యద్దనపూడి(మార్టూరు), ఫిబ్రవరి 9: ఎన్నికల బదిలీలలో భాగంగా యద్దనపూడి మండలానికి నూతనంగా నియమితులైన ఎంపీడీవో, తహసీల్దార్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పి.శివసుబ్రమణ్యం పల్నాడు జిల్లా అచ్చంపేట నుంచి బదిలీపై వచ్చారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.నాగరాజు నెల్లూరు నుంచి వచ్చారు.

పారిశుధ్యంపై సిబ్బందికి శిక్షణ తరగతులు

మార్టూరు, ఫిబ్రవరి 9: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పంచాయతీ సిబ్బందికి పారిశుధ్యంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో నితిన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెర్ప్ సీవో బుజ్జి సిబ్బందికి అవగాహన కలిగించారు. పంచాయతీ సిబ్బంది సక్రమంగా పనిచేసేవిధంగా పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సుబ్బారావు, సంస్థ కోఆర్డినేటరు బొల్లయ్య, సీవోఎస్ సతీష్, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ రన్‌వే పనులను పరిశీలించిన అధికారులు


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎయిర్‌ఫోర్స్ , రెవెన్యూ అధికారులు

మేదరమెట్ల , ఫిబ్రవరి 9: కొరిశపాడు నుంచి జె.పంగులూరు మండలం రేణంగివరం వరకు విమానాలు అత్యవసరంగా దిగేందుకు జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ రన్‌వేను నిర్మించారు. కొరిశపాడు సమీపంలో ఎయిర్స్‌ఫోర్స్ కార్యాలయాన్ని నిర్మించేందుకు గతంలో కొంత స్థలాన్ని సేకరించారు. ఆ ప్రదేశాన్ని ఎయిర్‌ఫోర్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. త్వరలో నూతన కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎయిర్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. రన్‌వే సమీప గ్రామాలల్లోని స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుశీల, మండల సర్వేయర్ మహేష్‌బాబు, వీఆర్‌వో నారాయణ, ఎయిర్‌ఫోర్స్ నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

గోపాలపురంలో పట్టపగలే చోరీ

అద్దంకి, ఫిబ్రవరి 9: పట్టపగలే తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ జరిగింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని గోపాలపురంలో యర్రా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం ఇంటికి తాళంవేసి పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో ఉన్న సుమారు 8 సవర్ల బంగారం ఆభరణాలు, రూ.50 వేల నగదు అపహరణకు గురయ్యాయి. సంఘటనాస్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పర్చూరు, ఫిబ్రవరి 9: విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలుపుదల చేయనున్నట్లు ఆశాఖ ఏడీఈ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్చూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పర్చూరు, నాగులపాలెం, నూతలపాడు, యర్రంవారిపాలెం, చింతగుంటపాలెం, పెద్దివారిపాలెం, తదితర గ్రామాలకు సరఫరాను నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చీరాల, ఫిబ్రవరి 9: స్థానిక రామకృష్ణాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ రూ.65వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారురాలు కర్రెద్దుల శివకుమారికి అందజేశారు.

మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్‌లను కలసి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో సల్లూరి దస్తగిరి, నూనె నతానియేలు, సల్లూరి ఇస్మాయిల్, దాసరి వసంతరావు, రవికుమార్, ఆనంద్, దేవయ్య, దయానందం తదితరులు ఉన్నారు.

'29లోగా రెన్యువల్ చేయించుకోవాలి'

అద్దంకి, ఫిబ్రవరి 9: అద్దంకి సర్కిల్ పరిధిలోని అద్దంకి, మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, ముండ్లమూరు, తాళ్ళూరు, దర్శి మండలాలలోని ప్రతి దుకాణం, సంస్థ, గోడౌన్ నిర్వాహకులు ఈనెల 29లోగా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయించుకోవాలని సహాయ కార్మిక అధికారి టి.మధుబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

దొడ్డా తేజశ్రీ చరణ్‌రెడ్డి, తండ్రి విజయ భాస్కరరెడ్డి అను నేను మా స్వగ్రామమైన బూదవాడ నుండి పంగులూరుకు ఆటోలో వెలుతుండగా నా వ్యక్తిగత పాస్‌పోర్టును పోగొట్టుకున్నాను. ఒక ఎరుపు రంగు బ్యాగులో పాస్‌పోర్టుతో పాటు మరికొన్ని జిరాక్స్ కాగితాలు పోయినవి. ఆ బ్యాగ్ దొరికినవారు దయచేసి దొడ్డా తేజశ్రీ చరణ్‌రెడ్డి, డోర్ నంబరు: 2-93, బూదవాడ గ్రామం, జె.పంగులూరు మండలం, బాపట్ల జిల్లా, సెల్ నెం: **9701892931**కు తెలియచేయగలరు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు, హైదరాబాదు వాస్తవ్యురాలు గోగినేని లక్ష్మీ నరసమ్మ గారి GPA Holder గోగినేని వినయకుమార్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియునది ఏమనగా.

నా క్లయింటుకు బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామం, సర్వే నెం.447లో 10.00 ఎకరముల మెట్ట భూమి కలదనిన్నీ, సదరు భూమి మా క్లయింటు స్వాధీనానుభవములో యుండి యున్నదనిన్నీ, సదరు భూమికి తూర్పు వైపున దగ్గుబాటి జనార్ధనరావు గారి కుమారులు 1). దగ్గుబాటి మల్లికార్జునరావు, 2).దగ్గుబాటి మధుసూదనరావు, 3). దగ్గుబాటి జగన్మోహనరావు గార్లకు భూమి కలదనిన్నూ వారు వారి భూమిని Santeja Homes (ప్రై) దగ్గుబాటి కృష్ణమోహన్ ప్రొప్రైటర్ల ద్వారా వెంచర్ వేయుచున్నారనిన్నీ, వారు చట్టవ్యతిరేకంగా డాక్యుమెంట్లు సృష్టించి, సరి అయిన అనుమతులు లేకుండా తప్పుడు కొలతలతో వెంచర్ వేయుచూ మా క్లయింట్ పొలమును ఆక్రమించవలెననే తలంపుతో యుండి, పూర్వకాలము నుండి వున్న బండ్ల దారులు, పంటకాల్వలు, మురుగు కాలువలను మూసి వేయవలెననే తలంపుతో యుండి యున్నారనిన్నీ, వారికి అవిధముగా చేయుటకు ఏ అధికారం లేదనిన్నీ, మా క్లయింటుకు ఈజ్‌మెంటరీ రైట్స్ కలవనిన్నీ, మా క్లయింటు భూమిని కూడా ఆక్రమణ చేసి ప్లాట్స్ వేయవలెననే ప్రయత్నంలో ఉండియున్నారు. కాబట్టి యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు స్థలంలో ఎలాంటి కొనుగోలు, అమ్మకాలు జరిగిన యెడల, వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

BANDARUPALLI HEMANTH KUMAR
Advocate & Notary(Govt.of India)
Church Compound, Perala
Chirala-523157. Cell: 94402 42350

పారిశుధ్య పనులు చేపట్టకుంటే చర్యలు

బల్లికురవ, ఫిబ్రవరి 9: గ్రామాలలో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టకుంటే చర్యలు తప్పవని చీరాల డీఎల్‌పీవో హనుమంత రావు హెచ్చరించారు. శుక్రవారం గ్రామ దర్శినిలో భాగంగా మండలంలోని కొప్పెరపాలెంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలు ఎలా అమలుచేస్తున్నది సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమారెడ్డి, ఈవోపీఆర్డీ సుమతి పాల్గొన్నారు.

సామాజిక స్పృహతో సేవలు అందించాలి

» కలెక్టర్ రంజిత్ బాషా


సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

వాడరేవు(చీరాలటౌన్), ఫిబ్రవరి 9: గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సామాజిక స్పృహతో సేవలు అందించాలని కలెక్టర్ రంజిత్‌బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లా పరిధిలోని 70 గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం కలెక్టర్ చీరాల మండల పరిధిలోని వాడరేవు గ్రామంలో ఆయన విస్తృత పర్యటన చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, గ్రామీణ ఆరోగ్యకేంద్రం, రైతు భరోసా కేంద్రం, జగనన్న కాలనీ, గ్రామ సచివాలయాలను పరిశీలించారు. విద్య, వైద్యం, స్థిర నివాసం, తాగునీరు వంటి సౌకర్యాలపై ఆరా తీశారు. గ్రామంలో అర్ధంతరంగా నిలిచిన తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో వంట గది లేకపోవడంతో బయట ఏజెన్సీల నుంచి విద్యార్థులకు ఆహారం తీసుకురావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు చిరంజీవిలకు చార్జ్ మెమోలు ఇవ్వాలని ఎంఈవో సుబ్రహ్మణ్యంను ఆదేశించారు.

సచివాలయంలో కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు అందజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వీఆర్వో రాజేష్‌కు చార్జ్ మెమో ఇవ్వాలని ఆదేశించారు. ముగ్గురు సచివాలయ సిబ్బంది సెలవుపై ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాల సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యకేంద్రంలో ఏడాదిన్నరగా ఆరోగ్య కార్యకర్త లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్యానారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, తదితరులు ఉన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ

» భారతరత్న ప్రకటించడం తెలుగు వారికి గర్వకారణం

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


జాగర్లమూడివారిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పంగులూరు, ఫిబ్రవరి 9: మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం తెలుగువారికి ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని జాగర్లమూడివారిపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పీవీకి భారతరత్న రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ తన రాజకీయ ప్రస్థానంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రంలో హోం, విదేశాంగ, రక్షణ శాఖ మంత్రిగా రాణించి ఆ పదవులకే వన్నెతెచ్చిన మహనీయులని కొనియాడారు. తన రాజనీతిజ్ఞతతో అంతర్జాతీయంగా ప్రశంసలందుకున్నారని, క్లిష్ట సమయంలో ప్రధాని పదవిని చేపట్టి ఐదు సంవత్సరాలపాటు నిరాటంకంగా పాలన కొనసాగించారన్నారు. సంస్కరణలకు ఆద్యుడిగా పీవీ పేరుగడించారన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. పీవీకి భారతరత్న లభించడం తెలుగువారందరికి సంతోషకరమైన రోజుగా అభివర్ణించారు.

పలు కుటుంబాలను పరామర్శించిన గొట్టిపాటి

జాగర్లమూడివారిపాలెంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న జాగర్లమూడి రామాంజనేయులు, కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న చెరుకూరి వెంకటరావు, అనారోగ్యంతో బాధపడుతున్న వాయునందనరావును పరామర్శించారు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన అద్దంకి చందరరావు, తెలగతోటి రమణ కుటుంబాలను పరామర్శించారు. ఆయనవెంట జాగర్లమూడి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పూర్ణ, తెలగతోటి రాధ, కుక్కపల్లి ఏడుకొండలు, బాలిన రామసుబ్బారావు, కేవీ సుబ్బారావు, కేతిన సత్యనారాయణ, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

» నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

» డీఎంహెచ్‌వో విజయమ్మ


బల్లికురవ: ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

బల్లికురవ, ఫిబ్రవరి 9: విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా నులి పురుగుల మాత్రలను అందజేస్తుందని జిల్లా వైద్యాధికారిణి విజయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ బల్లికురవ మండలంలో ఉన్న 9 వేల మంది విద్యార్థులకు ఈ మాత్రలను అందజేస్తున్నట్టు చెప్పారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మురుగునిల్వ లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం గ్రామదర్శిని కార్యక్రమలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె తనిఖీచేశారు. కార్యక్రమంలో గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్: నులిపురుగులు నివారణ మాత్రల ద్వారా విద్యార్థులలో రక్త హీనతను నివారించవచ్చని డాక్టర్ నవ్యరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శంఖవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు మింగించారు. కార్యక్రమంలో ఎంఈవో బి.సుధాకరరావు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో పరిపూర్ణమైన ఆరోగ్యం

పేరాల(చీరాలటౌన్), ఫిబ్రవరి 9: ఆహార పదార్థాలు సేవించే సమయంలో చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని పేరాల ఏఆర్‌ఎం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ 400 మాత్రలు మింగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరునెలలకు కచ్చితంగా డి వార్మింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సైన్స్ కోఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, గుంటూరు త్రివిక్రమ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

చినగంజాం, ఫిబ్రవరి 9: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సంతరావూరు పీహెచ్‌సీ వైద్యాధికారి కోట కీర్తిసరోజ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని సంతరావూరు, చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలను శుక్రవారం వైద్యసిబ్బంది పంపిణీ చేశారు. చినగంజాం పీహెచ్‌సీ పరిధిలో 4890 మంది విద్యార్థులకు మాత్రలు మింగిచ్చినట్లు వైద్యాధికారి ఎస్.విజయ్‌భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక బలోపేతానికి 'ఆసరా' చేయూత

» ఎమ్మెల్యే కరణం బలరాం


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్

వేటపాలెం(చీరాల), ఫిబ్రవరి 9: ప్రభుత్వ స్వయం సహాయక సంఘాలకు అంది స్తున్న ఆసరా సొమ్మును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కర ణం బలరాం, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నాల్గో విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బలరాం, వెంకటేష్‌రూ.8,35,36,808 చెక్కును అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హతే ఆధారంగా స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న చేయూతను లబ్ధిదా రులు ఎప్పటికి మర్చిపోకూడదన్నారు. ముందుగా స్వయం సహా యక సంఘాల సభ్యులు నిర్వహించిన స్టాల్స్‌ను బలరాం, వెంకటేష్ పరిశీలించారు.

కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బా రావు, లేళ్ల శ్రీధర్, కుందేటి రమణ, దంతం వెంకటసుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, నల్లబోతు రాజ్‌కుమార్, పల్లపోలు శ్రీనివాసరావు, చల్లా జనార్దనరావు, కట్టా గంగ య్య, జంగిలి రామారావు, అదె కృష్ణ, మద్దులూరి సీతామహాలక్ష్మి, ఏపీఎం శ్రీనివాస రావు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల ముక్కోణపు పార్కు సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్ర హావిష్కరణకు సంబంధించి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కరణం బలరాం చెప్పారు. శుక్రవారం ఆయన మున్సిపల్ డీఈ ఏసయ్య, ఏఈ రవిలతో కలసి జరుగుతున్న పనులను పరిశీలించారు.కార్యక్రమంలో గుంటూరు మాధవరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, కలవకూరి యానాదిరావు, సల్లూరి సత్యానందం, గుంటూరు ప్రభా కరరావు, షేక్ హుమాయూన్ కబీర్, కట్టా రాము తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీపై ఇంటింటి ప్రచారం

వేటపాలెం(చీరాల), ఫిబ్రవరి 9: వేటపాలెంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు స్థానిక నాయకులు బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాశిక వీరభద్రయ్య, కావూరి దావీదు, సున్నపు సుబ్బారావు, కావూరి సుబ్బయ్య నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

చీరాల, ఫిబ్రవరి 9: స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వసుంధర కాంప్లెక్స్‌లో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కార్యాలయాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు గొర్రెపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు ప్రసంగిస్తూ భవిష్యత్ కార్యాచరణపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఫ్లెక్సీలు తొలగించినవారిపై చర్యలు తీసుకోవాలి

చీరాల, ఫిబ్రవరి 9: పట్టణ పరిధిలో తమ పార్టీ తరపున మూడుచోట్ల ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను ఎవరో తొలగించారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలకు సంబంధించి సంబంధిత హోర్డింగ్ యజమానుల నుంచి తాము అనుమతి పొందామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారించి తగిన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

మృతదేహానికి పోస్టుమార్టం

మార్టూరు, ఫిబ్రవరి 9: మండలంలోని బొల్లాపల్లి బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో మృతి చెందిన ఎస్‌కే నాగూర్‌వలి మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని బాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అతని స్వగ్రామమైన జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి పంపించారు. ప్రమాదానికి కారణమయిన కారును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మేలుజాతి దూడల పెంపకం లాభదాయకం

పంగులూరు, ఫిబ్రవరి 9: కృత్రిమ గర్భధారణద్వారా పుట్టిన మేలురకం ఆడ దూడల పెంపకం పశుపోషకులకు లాభదాయకమని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ కార్యనిర్వహణాధికారి డాక్టర్ కాలేషా అన్నారు. మండలంలోని రామకూరు గ్రామంలో శుక్రవారం కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలు రకం ఆడ దూడలను సంరక్షిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని రైతులకు సూచించారు. మూడు నెలల పాటు నెలకు ఒకసారి నట్టల నివారణ మందు తాగించడం వల్ల దూడలు ఆరోగ్యంగా ఉంటాయని చెప్పారు.. ఈ ప్రదర్శనలో పాల్గొన్న దూడల యజమానులకు అవసరమైన మందులతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ ఎం.మురళీకృష్ణ, డీఎల్‌డీఏ పశువైద్యాధికారి డాక్టర్ కృపారావు, గోపాలమిత్రలు వెంకటరావు, బాజీబాబు, శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమలను ఆదుకుంటాం!

బల్లికురవ, ఫిబ్రవరి 9: గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోనేందుకు కృషి చేస్తానని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వేమవరం వద్ద గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ఈ మధ్యకాలంలో అధికారుల దాడులు పెరిగాయని, దీంతో పరిశ్రమలు మూత పడుతున్నాయని యజమానులు హనిమిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో వైసీపీ నాయకుడు కోట శ్రీనివాసరావు, ఫ్యాక్టరీ యజమానుల సంఘ అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య, జూపల్లి రాఘవరావు, గోరంట్ల వెంకటేశ్వర్లు, లేమాటి వీరాంజనేయులు పాల్గొన్నారు.

నేడు అవగాహన తరగతులు

చినగంజాం, ఫిబ్రవరి 9: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 10గంటలకు మండల పరిధిలోని నిరుద్యోగులకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ వారు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో అజయ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పాసైనా, ఫెయిల్ అయినవారు అవగాహన తరగతులలో పాల్గొనవచ్చునని ఎంఈవో తెలిపారు. మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో కోరారు.

తహసీల్దార్‌ని సన్మానించిన వీఆర్‌ఏలు

చినగంజాం, ఫిబ్రవరి 9: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఫణీంద్ర బాబుని మండల పరిధిలోని గ్రామ రెవెన్యూ సహాయకులు శుక్రవారం మార్యాదపూర్వకంగా కలిసారు. అసోసియేషన్ అధ్యక్షుడు శీలం షాలేంరాజు ఆధ్వర్యంలో సభ్యులు తహసీల్దార్‌ని శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె.పాల్‌సుధాకర్, కోశాధికారి మేడికొండ శ్రీనివాసరావు, లక్ష్మీభవాని, మాణిక్యం, సుభాని, దేవయ్య, లుదీయమ్మ, నాజర్‌వలి, బాబురావు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

చినగంజాం, ఫిబ్రవరి 9: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యశాలలో వైద్య సేవలు అందించేడమే ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని ఎంపీడీవో యూబీ వరప్రసాద్ అన్నారు. చినగంజాం గ్రామ సచివాలయం-2 అవరణలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. సీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.విజయభాస్కరరావు, పి.సాయిశ్రీచరణ్, డాక్టర్ షేక్‌సలీం 314 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పీఎంవోవో ఎస్.సుధాకర్ పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతేకాధికారి ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనివాసరావు వైద్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి, గ్రామ కార్యదర్శి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నంబొట్లవారిపాలెంలో చోరీకి యత్నం

పర్చూరు, ఫిబ్రవరి 9: పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెంలో చోరీ యత్నాకి ప్రయత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన దొడ్డా మహేష్ దంపతులు ఆరునెలల క్రితం అమెరికాలో ఉంటున్న కుమారుల వద్దకు వెళ్లారు. ఇంటి తాళాలను చీరాలలో ఉంటున్న తమ అత్తమామలకు అప్పగించటంతో నెలకు ఒకటి రెండు రోజులు అన్నంబొట్లవారిపాలెం వచ్చి ఇంటిని పరిశీలించి వెళుతూ ఉండేవారు. ఈనేపథ్యంలో మహేష్ ఇంటి తలుపులు తెరచిఉండటంతో అనుమానం వచ్చి సమీప నివాసం వారు బంధువులకు సమాచారం అందించారు. వారువచ్చి చూడగా ఇంటి తలుపులు పగులకొట్టి, సామనులు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎలాంటి విలువైన వస్తువులు దొంగల కంట పడకపోవటంతో బంధువులు ఊపిరి పీల్చుకున్నారు.

రేపు వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చీరాల, ఫిబవరి 9: వేటపాలెం మండలం రామాపురంలోని పెర్ల రిసార్ట్‌లో ఆదివారం వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుగుతుందని కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాల పూర్వవిద్యార్థుల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ ప్రతిఒక్కరూ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నిర్వాహక ప్రతినిధులు మల్లి భాస్కరరావు, కట్టి చంద్ర, వీవీవీ సుబ్బారావు, బాబు జజానంద్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ- టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, ఫ్లాట్.నం.102, 1వ అంతస్తు, శ్రీ వెంకట నివాసం అపార్ట్‌మెంట్, రాజీవ్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001 మరియు శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర,డి.నం. 8-466, ఫ్లాట్.నం.404, శ్రీనిలయం, నిర్మల్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002 మరియు శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర,ఫ్లాట్.నం.304, నిర్మల్ హైట్స్, 1వ లేన్, నిర్మల్‌నగర్ పార్క్ , ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. నం.2) శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసలు ఫ్లాట్.నం.102, 1వ అంతస్తు, శ్రీ వెంకటనివాసం అపార్ట్‌మెంట్, రాజీవ్‌నగర్,ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002.మరియు శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసలు డి.నం. 8-466, ఫ్లాట్.నం.404, శ్రీనిలయం,నిర్మల్‌నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా -523002 మరియు శ్రీ యశ్వంత్ కుమార్ ఈదర, తండ్రి శ్రీ శ్రీనివాసలు, ఫ్లాట్.నం.304, నిర్మల్ హైట్స్, 1వ లేన్, నిర్మల్‌నగర్ పార్క్ , ఒంగోలు, ప్రకాశంజిల్లా-523002. వారు 07.02.2024 నుండి వార్షి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 06.02.2024 నాటికి రూ.88,43,559/- (రూపాయలు ఎనభై ఎనిమిది లక్షల నలభై మూడు వేల ఐదు వందల యాభై తొమ్మిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూలు-ఏ: (శ్రీమతి మాధవి ఈదర, భర్త శ్రీ యశ్వంత్ కుమార్ ఈదరకు చెందిన ఆస్తి)

షెడ్యూలు ఆస్తిలోని తూర్పు వైపు పోర్షన్, 1,120 చ.గ.లోనుండి డి.నం. 3-90 దగ్గర, సర్వే.నం.997/1 ఎస్‌ఎన్ పాడు గ్రామం, గంగవరం శివారు, ఎస్‌ఎన్‌పాడు పంచాయతీ, ఎస్‌ఎన్‌పాడు మండలం, ఎస్‌ఎన్‌పాడు సబ్‌రిజిస్ట్రేషన్, ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ దానిపై గల ప్రస్తుత మరియు భవిష్య నిర్మాణాలు గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్, దక్షిణం: షేక్ మౌలాలి స్థలం, పశ్చిమం:కంకిపాటి పద్మావతికి అమ్మిన స్థలం, ఉత్తరం: గ్రంధి సీతారామయ్య మరియు మాది వెంకటేశ్వర్లు స్థలం. ఈ సరిహద్దులలో 72 గజాల స్థలంలో విస్తీర్ణం 5,184 చ.అ. లేదా 576 చ.గ.లు లేదా 478.08 చ.మీ.

రిజర్వు ధర: రూ. 1,00,00,000/-
(రూపాయలు ఒక కోటి మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
01-03-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, 37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసుప్లాజా, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్‌నం.08592-282912, సెల్ నం.9347078104

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి ఆతను/ఆమె కొరకే ఆతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, 37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసుప్లాజా, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.02.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.08592-282912, సెల్ నం.9347078104లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఎక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.03.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి తనిని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంఘటిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏదేని చట్టబద్ధ బకాయిలు (స్వాధీనంగా ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 08.02.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com